ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74002

ఉదయం ★★

Regd: A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110146

సంపుటి: 1 సంచిక: 319 :: సికిందరాబాద్, 23-8-1961 బుధవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 20 అం॥ వరకు	
కంటాక్టు కాలం అం. 18	4-00
(100 అం, 12 నెలలు ,,	3-00
కంపెనీలు, టెండరు, కోర్టు నోటీసులు ,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,,	4-00

భద్రాచలం కల్యాణ మండపంలో గోదావరి వరదనీరు ప్రవేశం

దుమ్ముగూడెం ఆనకట్టపై 16.6 అడుగుల ప్రవాహం

శబరిఉపనదిగూడా పెద్దయెత్తునపొంగుతున్నవైనం

తూర్పు డెల్టాలో 10 వేల యకరాల పైరుకు నష్టం

భద్రాచలం, ఆగస్టు 22

గోదావరి వరద అంతకంతకు ఎక్కువౌతూ ఈ ఉదయం గం 6 లకే వరదనీరు శ్రీ రామాలయంలోని కళ్యాణమండపంలోకి ప్రవేశించింది. అప్పటికి భద్రాచలంవద్ద నీటిమట్టం 153.5 అడుగులు.

అవసరమైతే అవాంతర పరిస్థితిలో ప్రజలను ఖాళీ చేయించడానికి వీలుగా అధికారులు లాంచీలను సంతరించిపెట్టారు. ప్రమాద నిరోధకచర్యగా కిరాయికి గోదావరి నదిలో లాంచీలు నడపడాన్ని అధికారులు నిషేధించారు.

పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళే రోడ్లన్నీ కొంత వరకు నీటిలో మునిగిపోయాయి. ఇతర ప్రపంచంతో భద్రాచలముకు రాకపోక సౌకర్యాలన్నీ తెగిపోయినాయి.

దుమ్ముగూడెం ఆనకట్ట మీదుగా 16.6 అడుగుల నీరు ప్రవహిస్తున్నది. ఈ సంవత్సరంలో గోదావరికి వరదలు రావడం యిదిమూడవసారి.

గోదావరి ఉపనదియైన 'శబరి' గూడా పొంగుతూన్నది.

మోటారు లాంచీలన్నీ అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అసిస్టెంటు కలెక్టరు శ్రీ డి. వేదవ్యాస్ ఉత్తరువు లిచ్చారు. వరద సమాచార కేంద్రాలికన్నిటికి అప్రమత్తతతో ఉండాలనీ సమాచారం పంపారు. గోదావరి నదిపై మోటారు లాంచీ ప్రయాణాలను నిలిపివేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఉత్తరువులిచ్చారు.

గోదావరి తూర్పు ప్రాంతంలో 10 వేల ఎకరాల పంటభూమి నీట మునిగిపోయింది. ధాన్యపు పంట, మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిని పోయాయి.

గోదావరి ఉపనది అయిన శబరి కూడా పొంగుతున్నది. ఇక్కడికి 30 మైళ్ళలో ఉన్న కూనవరం వద్ద దీని నీటిస్థాయి ఇవాళ ఉదయానికి 37 అడుగులున్నది.

బూరుగుపూడి పోడ్డువద్ద గుమ్మూరు విజయవాడ రోడ్డు నీట మునిగిపోయి బండ రాకపోకలకు అవరోధం ఏర్పడింది.

ప్రమాదంతెచ్చే "టూత్‌బ్రష్"

విడ్నీ, (ఏ ఏ ఎన్ ఎస్)- ఆరోగ్యవంతమైన దంత నిర్మాణంలోనే వ్యక్తిపక్కన కుంచెలను పారవేయాలని ప్రపంచంలో నిష్ణాతునిందిన దంత శాస్త్రవేత్త లందరు వదవారవ దంతశాస్త్రజ్ఞుల మహాసభలో ఉద్ఘాటించారు.

విడ్నీ విశ్వవిద్యాలయ పట్టభద్రుడైన డాక్టర్ ఆర్ పి. కిల్లిప్ లండన్ నగరంలోని ప్రముఖ దంత శాస్త్రవేత్తల్లో వొకరు. దంతశాస్త్రంలో వీరు చెప్పింది వేదం.

పళ్ళు తోముడు కుంచెలను కాపాడడమే ప్రపంచంలో కంటా పెదదైన అంటువ్యాధిగా పరిణమించిన దంతవ్యాధికి కారణమని, పిండి, చక్కెర మొదలైన పదార్థాలు దంతక్షయానికి కారణములని వీరు వొక్కి వక్కాణించారు. ఆపిల్ పండ్లు కారట్. మాంసము. పక్కలు పళ్ళలో మిగిలిపోయినపిండిని తక్కెరను తొలగించి శుభ్రం చేస్తాయని వాటిని నిరసిగా వాడనచోదంతవ్యాధులురావని వారు చెప్పారు.

యమునానది వరదలు

పదివేల గ్రామీణులకు నిరాశ్రయ సితి

న్యూఢిల్లీ ఆగస్టు 22

యమునానది పొంగి కట్టుకు 150 అడుగుల వెడల్పు గండి గత ఆదివారం వాడు పడటంతో పదివేల మంది గ్రామీణులు నిర్వాసితులై పోయారు. రక్షణ చర్యలను సైనిక దళాల వారు, ప్రభుత్వాధికారులు సంయుక్తంగా అమలు చేస్తున్నారు.

బులంద్‌సార్ జిల్లాలో 19 గ్రామాలు, ఢిల్లీ ప్రాంతంలో 4 గ్రామాలలో వాలుగడుగుల లోయన నీరు ప్రవహిస్తున్నది.

పంచాయతీలపరంగా గ్రామ పరిశ్రమలు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సూచన

జైపూర్, ఆగస్టు 22

గ్రామాలలో పరిశ్రమలు వ్యాప్తిచెందడానికి వీలుగా అన్ని స్థాయిలలోను పంచాయతీలే ముందుకువచ్చి పరిశ్రమలు నెలకొల్పుకోడానికి అనుమతించాలనిసర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ సూచించారు.

పంచాయితీలు పరిశ్రమలు నెలకొల్పటంలో చిక్కులు ప్రమాదాలు కొంతగా వుండవచ్చును ఐనా ప్రజానీకంలో విశ్వాసంవుంచి, యిలాంటి సాహసములకు ప్రోత్సహించటం ధర్మమే అవుతుందన్నారు.

ఖాది, గ్రామోద్యోగి బోర్డు సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో ప్రయివేట్ వ్యక్తులు పరిశ్రమలు నెలకొల్పుటను ప్రోత్సహించాలనే సూచనకు తమ ప్రాతికూల్యమును తెల్పారు. గత్యంతరం లేక గ్రామాలలో వ్యక్తి పరిశ్రమలు నెలకొల్పుకోడానికి అనుమతించేట్లయితే, గ్రామీణులను దోపిడి చేసుకోడానికి వీలు లేకుండా కట్టడి చేయడం అవసరమని సూచించారు.

అయిదేళ్ళలో చంద్రలోక యాత్రి

గగారిన్ ప్రకటన

వియన్నా, ఆగస్టు 22

అమెరికన్‌లు ఈలోగా చంద్రమండలానికి మానవుని పంపగల్గితే తప్ప తొలిమానవుని సోవియట్ రష్యా రానున్న అయిదేళ్ళలో చంద్రమండలానికి పంపగలదని మేజర్ గగారిన్ అన్నారు.

"ప్యాసింజర్ రాకెట్"

లండన్ ఆగస్టు 22

ఇక అనతికాలంలో విమాన యానం పోయి రాకెట్ యానం రానున్నదని సోవియట్ నైమానిక డిజైనర్ ఇల్యూషియన్ చెప్పినట్టు మాస్కో రేడియో ప్రకటించింది.

విమానాలబదులు, ప్యాసింజర్ రాకెట్లు రానున్నాయని ప్రపంచంలో యేమూలకైనా సరే ప్రయాణికులను తక్కువ ఖర్చుతో, ఎక్కువ వేగంగా యీ ప్యాసింజర్ రాకెట్లు తీసుకవెళ్ళాయనీ వారన్నారు.

అణ్వాయుధ పరీక్షల నిషేధం చర్చలు

ఈసారి తాడోపేడో తేలాలని కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 22

అణ్వాయుధ పాటవ పరీక్షల నిషేధం సమస్యపై అమెరికా సూచనలకు యీ సారైనా రష్యా నిర్దిష్టమైనసమాధానం యివ్వాలని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడిక్కడ సూచించారు.

ఈ సమస్యపై జెనీవాలో తిరిగి రేపు ప్రారంభమయ్యే రాజత్వయ చర్చలలో యీ సమావేశంలోనే తాడోపేడో తేల్చుకొనేందుకే అమెరికా ప్రతినిధి ఆర్థర్‌డీన్ నేడిక్కడనుంచి బయలుదేరి వెళ్ళున్నారు. డీన్‌తో కెన్నెడీ సంప్రదించిన మీదటనే పై విధంగా అన్నారు.

బోధన్ కాగితం మిల్లు: ప్రైవేట్ రంగంలో స్థాపన

ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్లడిస్తూ అధికారి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22

బోధన్ కాగితం మిల్లును ప్రైవేటు రంగానికి అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినది.

ఈ విషయాన్ని పత్రికా ప్రతినిధులకు తెలియజేసిన ప్రభుత్వ వివరణకర్త, నిజాం షుగర్ ఫ్యాక్టరీ, పరిశ్రమల ఆర్థిక సంస్థలు ఈ కాగితంమిల్లును నెలకొల్పే బాధ్యత స్వీకరించేందుకు వాటి అశక్తతను తెలియజేశాయని గూడా వ్యక్తీకరించారు.

ఈ మిల్లు నెలకొల్పేందుకై లైసెన్సులకోసం యింతవరకూ రెండు ప్రైవేట్ కంపెనీలు దరఖాస్తులు చేశాయనీ, ఒకటి బిర్లా సోదరుల కంపెనీ. రెండవది మన్‌ధ్యా కాగితం మిల్లు అనీ యీ వివరణకర్త పేర్కొన్నారు

ఈ మిల్లు రోజుకు 100 టన్నుల న్యూస్‌ప్రింట్‌ను ఉత్పత్తి చేయగలదనీ, నిర్మాణ వ్యయం రు 8 కోట్లుగా అంచనా అనీ వీరు తెలియజేశారు మరోరకం కాగితం ఉత్పత్తిచేసేటట్లయితే న్యూస్‌ప్రింట్ తయారీ తగదలచూపే అవకాశం వున్నట్లుగూడా వీరు వివరించారు

జోమో కెన్యెట్టాతో గవర్నర్ చర్చలు

నైరోబీ ఆగస్టు 22

అన్ని నిర్బంధాలనుండి విముక్తి నొందిన కెన్యా ఆఫ్రికా నాయకుడు జోమో కెన్యెట్టాను గవర్నర్ సంప్రదింపులకు ఆహ్వానించి, కెన్యా భవిష్యత్తు గురించి 90 నిముషాలు చర్చలు జరిపారు.

ఈ సమావేశం కియాంబూలోని జిల్లా కమిషనర్ కార్యాలయంలో జరిగింది. చర్చలు చాలా జయప్రదంగా జరిగాయని కెన్యా నాయకుడు అన్నారు తిరిగి అవసరాన్ని బట్టి, ఇదరిలో ఎవరు కావాలనుకున్నా సమావేశం కావడానికి వారిరువురూ అంగీకరించారు

ప్రధాని వద్దనుంచి ఫతేసింగ్‌కు మరోలేఖ

డిప్యూటీ కమిషనర్ ద్వారా బట్వాడా

అమృత్‌సర్ ఆగస్టు 22

అకాలీదళ తాత్కాలిక అధ్యక్షుడు సంత్‌ఫతేసింగ్‌కు ప్రధాని నెహ్రూ నేడు మరో అర్జంటు లేఖను డిప్యూటీ కమిషనర్ సుందర్‌సింగ్‌ద్వారా అందజేశారు. ఆ జాబుకు అకాలీ నాయకుని జవాబు తీసుకొని, వెంటనే తనకు అందజేయ వలసిందిగా డిప్యూటీ కమిషనర్‌ను ప్రధాని కోరారు.

ప్రధాని ఆదేశం ప్రకారంవారు ఆ లేఖను ప్వర్రాలయంలో ఉన్న సంత్‌ఫతేసింగుకు అందజేశారు. ప్రధాని జాబు రాగానే ఫతేసింగ్‌జీ నిరశనదీక్షలో ఉన్న తారాసింగ్‌తో సంప్రదించారు. ఇతర నాయకులతోగూడా సంప్రదించిన పిమ్మట, ఫతేసింగ్ తమ జవాబును యీ పూటే డిప్యూటీ కమిషనర్‌కు అందజేస్తారని తెలుస్తోంది

తారాసింగ్ పరిస్థితి

తారాసింగ్ మరో రెండు పౌనులు తూకం తగ్గారు అంతకుమించి వారి ఆరోగ్య పరిస్థితిలో మార్పేమీలేదు ఈ రాత్రి కాళ్ళు చల్ల బడినట్లున్నదని డాక్టర్లతో తారాసింగ్ అన్నారు. అంతకు మించి పరిస్థితిలో నిన్నటికి నేటికి మార్పు ఏమీలేదని డాక్టర్లన్నారు.

గాంధీజీని మించిన ఉపవాస దీక్ష

సిడ్నీ ఆగస్టు 22

ఆస్ట్రేలియా దక్షిణ ప్రాంతానికిచెందిన అడిలాయిడ్ నగర వాసి. 36 యేండ్ల వ్యాపారస్థుడు, మైకేల్ బుహాగియార్ 43 రోజుల పాటు ఒక లోటా నీళ్ళుగవం, సగంలోటా టొమేటో రసంతో జీవించాడు దీనితోయితడు మహాత్మాగాంధీ చేసిన ఉపవాసానికన్న ఒక రోజు జాస్తిగా ఉపవాసం చేశాడు

260 పౌనులు బరువున్న యీ వ్యక్తి కేవలం తన బరువు తగించు కొనేందుకే యిలా ఉపవాసం చేశాడు. 42వ రోజున అతని బలహీనతను చూచి కొంత మంది అతన్ని ఉపవాసం మాని వేయమని అడిగినా అతడు గాంధీకన్న ఒకరోజు జాస్తిగా ఉపవాసం చెయ్యదలచానని సమాధానమిచ్చాడు. ఎలిజబెత్ మహారాణి అనుపత్తిలో వైద్య నిపుణుల సలహా లేమ పాటిస్తూ యితడీ ఉపవాసం చేశాడు. 1931 మహాత్మా గాంధీ 42 రోజులపాటు యిలాంటి ఉపవాసం చేశాడు.

ఆస్ట్రేలియా ప్రభుత్వం ఒక ఉత్తర్వులో, వైద్యుల సలహా లేకుండా ఆసుపత్రుల్లో తప్ప యిలాంటి నిరాహార దీక్ష యెవరూ చేయరాదని ప్రజలకు తెలియ జేసింది.

ఎన్నికల్లో కాంగ్రెసుకు విజయం తథ్యం

ఉపముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి ఆశాభావం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 22

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అత్యధిక మెజారిటీతో తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి రాగలదని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడు ఆశాభావాన్ని ప్రకటించారు,

పత్రికా ప్రతినిధులతో వ్యక్తిగతంగా, వచ్చే సాధారణ ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ కలిసి 8 వంతు స్థానాలుమాత్రమే గెల్చుకోగలవని ఉపముఖ్యమంత్రి జోస్యం చెప్పారు.

ఈసారి ముఖ్యమంత్రి తెలంగాణా ప్రాంతం అభ్యర్థి అయ్యేమాటనలు లేవని, తెలంగాణాకు సంబంధించిన వ్యక్తికి ఆ పదవి చెందాలనే విషయంలో అత్యధిక సంఖ్యాకుల అభిప్రాయం అనుకూలంగా కుదిరేంతవరకూ తెలంగాణా ప్రజల బాంధితం నెరవేరే అవకాశం లేదని గూడా ఉపముఖ్యమంత్రి వ్యక్తీకరించారు.

నగరంలో నేడు

వంజారు స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఉదంసింగ్ నగరానికి ఆరేడు పట్లు నిరసన తెలియచేసేందుకు స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గోతు లచ్చన్న అధ్యక్షతను సదీ సాయంకాలం తిలక్ మెమోరియల్ హాలులో బహిరంగసభ జరుగుతుంది.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ వంగూరి ప్రసాదరావు శ్రీ యనే సత్యనారాయణరెడ్డి జననంలుంతరావున శ్రీ ఎ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తారు.

మంత్రుల శాఖల పునర్విభజన

ఉపముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 22

మంత్రుల శాఖల పునర్విభజనను ముఖ్యమంత్రి చేయకపోవడమ్మనని పత్రికలలో వ్యతిరేకతపైన ఒక వార్తను ఉపముఖ్యమంత్రి శ్రీ వి. కె. వి. రంగారెడ్డి దృష్టికి ఒక పత్రికా వ్యక్తి నిధి తెచ్చి అది వాస్తవమేనా అని ప్రశ్నించగా అలా జరగదు అని ఆయన జవాబిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వం తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల నాయకుల మధ్య గుదిరిన పెదమనుషుల ఒప్పందాన్ని సంపూర్ణంగా అమలు చేసి తీరతామని ఆంధ్ర నాయకులు పదే పదే హామీ ఇస్తూ వచ్చారని శ్రీ రంగారెడ్డి వ్యక్తపరిచారు.

ఆంధ్రప్రాంత విధాన సభ సభ్యులు ఇష్టపడితేనే తెలంగాణా సభ్యుడుముఖ్యమంత్రిఅవదంజరుగుతుందన్నారు. తెలంగాణా సభ్యులు అల్పసంఖ్యాకులు కనుక వారు ఆంధ్రప్రాంత సభ్యుల దయమీద ఆధారపడి ఉన్నారని ఈ కారణం చేతనే వారు వ్యక్తిగత తెలంగాణా నినాదాన్ని లేవదీశారని అన్నారు.

బ్రిటిష్ గయానాలో చెడ్డీ జగన్ పక్షానికి విజయం

జార్జిటౌన్, ఆగస్టు 22

బ్రిటిష్ గయానాలో ప్రజాభ్యుదయ సంస్థకు ఎన్నికలలో పూర్తి మెజారిటీ లభించింది. దీని నాయకుడు డాక్టర్ చెడ్డీ జగన్.

పరిపాలన విముక్తి కోసం పోరాటం సాగిస్తానని వర్తమానికతో ఎన్నికకు నిలిచిన ఈ పార్టీకి మొత్తం 35 స్థానాలలో 19 స్థానాలు లభించాయి స్వజాతీయ కాంగ్రెస్‌కు 9. ఇక సంఘటనకు ఒక్కస్థానాలు లభించాయి

పాకిస్తాన్-అఫ్గనిస్తాన్ సంబంధాలు

విదేశాంగశాఖ కార్యదర్శుల సమావేశం జరగాలని సూచన

కరాచీ, ఆగస్టు 22

పాకిస్తాన్, అఫ్గనిస్తాన్‌లకు సంబంధించిన ప్రశ్నలపాలను చర్చించేందుకు విదేశాంగ శాఖ కార్యదర్శుల స్థాయిలో సమావేశం జరగాలని పాకిస్తాన్ సూచించింది

ఇండియా పాకిస్తాన్‌ల ఉన్నతస్థాయి సమావేశం జరగాలని అఫ్గనిస్తాన్ చేసిన సూచనను జవాబుగా పాకిస్తాన్ యీ సూచన చేసిందని విదేశాంగ కార్యాలయ వివరణకర్త అన్నారు.

అఫ్గనిస్తాన్‌పంపిన జవాబు రాయాలని పాకిస్తాన్ ఆహ్వానం పంపుతుందని కూడా ఆయన అన్నారు.

కటాంగా బలగాలచే నిరాయుధీకరణ

సమితికి కాంగో కేంద్ర ప్రభుత్వ అభ్యర్థన

లియోపాల్డ్‌విల్లి, ఆగస్టు 22

కటాంగా ప్రభుత్వ బలగాలచే ఆయుధ విసర్జన చేయించాలని సమితిని కోరుటకు కాంగో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుందని నేడు తెలియపచ్చింది.

నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘ చర్చల అనంతరం యీ నిర్ణయం జరిగిందట

సమితికి తమ అభ్యర్థనను పొందుపరిచే జాబు ముసాయిదాను గూడా కేంద్ర మంత్రి మండలి ఆమోదించిందనీ, ఆ జాబును నేడో రేపో సమితికి అందజేస్తారని తెలుస్తున్నది. ఆ ముద్దను కాంగో ప్రధాని అధికారి కటాంగాను తగిగి కేంద్ర ప్రభుత్వం అదుపులోకి తెచ్చుకొనేందుకు ఆ సరపైనే బలప్రయోగానికి గూడా దిగవలసి వుంటుందన్నారు ఎక్కడ కటాంగా సైనిక పాటవం ఎక్కువగా వున్నందున సమితి సహాయాన్ని అర్థించుటకు మొదట్నించీ ఉద్యమించి వున్నది.

కాంగోలోని సమితి సైనికాధికారులు గూడా కటాంగా సేవలోని విదేశీయులను వెళ్ళిపుచ్చించాలనీ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించనివి దనికలను నిరాయుధం చెయ్యాలనీ నాళ్ళయిదు రోజుల్లో కోరనున్నారని తెలుస్తోంది.

ఉత్తర కటాంగాలో అత్యాచారాలు

షోంబే శ్వేతపత్రం

ఎలిజబెత్‌విలి, ఆగస్టు 22

ఉత్తర కటాంగాలో తిరుగుబాటుదారులు చేసిన అత్యాచారాలపై కటాంగా ప్రభుత్వ శ్వేత పత్రం ప్రతులను దౌత్య ప్రతినిధులకు కటాంగా అధ్యక్షుడు టోంబే అందజేశారు.

కాంగో మొదటి ఎన్నికల సందర్భంలో కొందరు రాజకీయనాయకులు చేసిన బాధ్యతారహిత ప్రకటనల మూలంగా యీ తిరుగుబాటు పొరంభమైందని అధ్యక్షుడు తన సమీక్షలో పేర్కొన్నారు.

తిరుగుబాటుదారుల అనుమానపు చర్యలకు గురైన వారి కథనాల బిట్టలను గూడా యీ శ్వేతపత్రంలో చూపించారు.

ప్రభుత్వరంగంలో తొలినూనెశుద్ధి కర్మాగారం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

ప్రభుత్వ రంగంలోని మస్‌మిత నూనె శుద్ధి కర్మాగారం ఈ పంచవర్షప్రణాళికాంతానికి ఉత్పత్తిప్రారంభిస్తుంది

ఈ విషయాన్ని నూనె, గనుల శాఖలమంత్రి శ్రీ కె. డి. మాలవియ నేడు లోక్‌సభలో వ్యక్తపరిచారు.

సమితి సర్వసభ్య సమావేశం

రెండవ రోజుగూడా ఫ్రాన్సుచే బహిష్కరణ

న్యూయార్కు, ఆగస్టు 22

బిజెర్తా సమస్య పరిశీలించేందుకు జరుగుతూన్న సమితి సర్వసభ్య సమావేశాన్ని రెండవ రోజు (నేడు) గూడా ఫ్రాన్సు బహిష్కరించింది. ఫ్రాంటి ప్రతినిధులు సభలో లేకుండా చర్చ ప్రారంభమైంది.

ఉపవాస పరంపర

హైదరాబాదు, ఆగస్టు 22

గోవధ నిషేధ శాసనం జరగాలని కోరుతూ పరంపరగా గత 95 రోజుల నుండి యిప్పటికి 140 మంది ఉపవాసాలు చేశారు.

హిందూ మహాసభ రామరాజ్య పరిషత్తుల ఐక్య సంఘటన

వారణాసి, ఆగస్టు 22

రాబోయే ఎన్నికలలో సంయుక్తంగాకలిసి పోటీ చేయటానికి హిందూ మహాసభ, రామరాజ్య పరిషత్తులు కలిసి జరుపుకొన్న సమావేశంలో నిర్ణయించారు.

స్వతంత్రపార్టీ ప్రతినిధులుకూడా యీ సమావేశానికి హాజరైనారు కాని, వారు ఏమీ తేల్చి చెప్పలేదు. ఈ సమావేశ నిరయాలను స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశంముందు పెడ్తామన్నారు.

ప్రభుత్వరంగంలో

ఉపవాస పరంపర

హైదరాబాదు, ఆగస్టు 22

గోవధ నిషేధ శాసనం జరగాలని కోరుతూ పరంపరగా గత 95 రోజుల నుండి యిప్పటికి 140 మంది ఉపవాసాలు చేశారు.

స్వేచ్ఛా నగరంగా పశ్చిమ బెర్లిన్

రష్యా ఉప ప్రధాని పునరుద్ఘాటన

టోక్యో ఆగస్టు 22

పశ్చిమ బెర్లిన్‌ను స్వేచ్ఛానగరంగా ప్రకటించాలనే సోవియట్ ప్రతిపాదనను పునరుద్ఘాటిస్తూ నేడు సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ మికోయన్ నేడు ఇక్కడ విలేకరులతో మాటాడారు.

అక్రమిత వద్దతికి వ్యక్తిగతేస్థేందుకు సంప్రతింపులు జరగటం పశ్చిమ బెర్లిన్‌ను స్వేచ్ఛా నగరంగా ప్రకటించడం కన్నా ప్రధానమైంది ఏదీ లేదన్నారు.

రష్యాయేకాకుండా, సమితి కూడా పశ్చిమబెర్లిన్ స్వేచ్ఛకు హామీ ఇవ్వగలదన్నారు.

రష్యా శాంతి ఒడంబడిక చేసుకొంటే, పశ్చిమ జర్మనీ-పశ్చిమ బెర్లిన్‌ల మధ్య రాకపోకలకు సోవియట్ యూనియన్ హామీఇవ్వగలదా అని ప్రశ్నించగా, ఇందుకు సంబంధించిన దేశాలమధ్య వ్యక్తిగత ఒడంబడిక జరగాలని మికోయన్‌అన్నారు రష్యా జపాన్‌ల మధ్య రాజకీయ సంబంధాలు పెంపొందాలంటే అమెరికా జపాను రక్షణ ఒడంబడిక రద్దు కావాలన్నారు,

పటులేని వ్యతిరేకారం

బర్లిన్, ఆగస్టు 22

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడినోవర్ సదుపాయాలలో పర్యటనకు వెళ్ళి 8 గంటల సేపు అక్కడ గడిపారు బెర్లిన్ నగర ప్రాంతంలోనున్ని రక్షించేందుకు పశ్చిమ జర్మనీ తన యావత్తు రాజకీయ సైనిక శక్తిని వినియోగించ గలదని బెర్లిన్ వాసులకు ఆయన హామీ ఇచ్చారు.

తూర్పు జర్మనీ సరిహద్దు రక్షణ చర్యలను స్వయంగా పరిశీలించేందుకై ఆయన బాన్ నుంచి ఇక్కడికి వచ్చారు.

తూర్పు జర్మనీచే సరిహద్దుల మూసివేతపై ఇంకా ఎక్కువ వ్యతిరేకారచర్యలు తీసుకొని ఉండవలసిందని అన్నారు అతిసోవర్

పశ్చిమ రాజ్యాల పైలట్ తనకు సంతృప్తి కలిగించిందా అని విలేకరులు ప్రశ్నించగా, ఇంకా ఎక్కువ ఒత్తిడులు జరిగివుంటే బాగుండేదని తను భావిస్తున్నానన్నారు.

నాటో రాజ్యాల ఒప్పందాన్ని ఒక పక్షంవారు మాత్రమే భగ్నం చేశారు అందుకనిల్ల పశ్చిమ రాజ్యాల వైఖరి ఇంకా ఎక్కువ దృఢంగా ఉంటే బాగుండేదన్నారు

పశ్చిమ జర్మనీ భవిష్యత్తుపై కొద్ది వారాలలో సంప్రతింపులు జరుగవచ్చు నన్నారు.

హైదరాబాదు, ఆగస్టు 22

నగరంలోనికన్న తిరుగు జరుపుకొని వాదనాధ్యక్షుడు సమితికి శ్రీ కల్లూరి సుబ్బారావును అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

పంచాంగం

బుధవారం

23 ఆగస్టు, 1961

శ్రీ క్లవ సం॥ రక్తాక్షి శుద్ధ ద్వాదశి రాత్రి 7-33 వరకు. పూర్వాషాఢ వర్జము 12 44 వరకు. వర్జ్యం రాత్రి 7-54 మొదలు 9 20 వరకు.

వ్యాపారస్థులకు:- వెండి బంగారులు తేజి, పత్తి నూనె దినుసులు తేజి, పసుపు, మిర్చి, బెల్లం నిలకడ ధాన్యాలు అవరాలు మామూలుగా ఉండును.

రైతులకు:- నాట్లకు, పశువులు కొనుటకు, ఎగుమతులు తోలుటకు, ధాన్యాలు నిలువ చేయుటకు, మంచిది.

మంచి చెడలు – ప్రయాణాలకు, గృహమార్పులకు అధికారులను మాటుకు, దానవాయం కోరుటకు భాగస్తులతో సంప్రదింపులకు మాతన ప్రయత్నాలకు ఇతరులకు హామీలుండుటకు, సిరాస్థి పరిష్కారాలకు, వ్యాపార అభివృద్ధికి మంచిది కాదు.

అదృష్ట సంఖ్యలు.-5-4-8

ఆంధ్రభూమి

బుధవారం 23 ఆగస్టు, 1961

అకాలీదళ నాయకుల కర్తవ్యం

అకాలీదళ నాయకులు ఎవరి హితవు మాటలనూ వినిపించుకునే స్థితిలో లేరు. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ వారి సహజ ధోరణిలో కాక, ఎంతో సామరస్యంగా, సమాధానధోరణిలో అకాలీదళ నాయకులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ వచ్చారు. లోక్‌సభలో సోమవారం వారు పంజాబీ సుబా ఆందోళనపై చేసిన ప్రకటన కూడా రాజీ ధోరణిలోనే వుంది. పంజాబును మూడు ప్రాంతీయ విభజనలవడం వాంఛనీయం గాక పోవడమే గాక, ఆచరణ యోగ్యం కాదని శ్రీ నెహ్రూ విస్పష్టపరిచారు. వారు అకాలీదళ కోరికను మన్నించటం సాధ్యంగాదని ప్రకటిస్తూ వచ్చినా, పూర్తిగా నిర్బంధంగా తిరస్కరించలేదు. మాస్టర్ తారాసింగ్‌తో వారు జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలలోని విషయాలు వెల్లడి కాకపోయినా లోక్‌సభలో చేసిన ప్రకటనను బట్టి పంజాబీలందరికీ సమ్మతము, సంతృప్తికరము అయిన పరిష్కారాన్ని అంగీకరించడానికి శ్రీ నెహ్రూకు అభ్యంతరం వుండక పోవచ్చునన్న అభిప్రాయం కలుగుచున్నది. అయినా అకాలీదళ నాయకులు వారి మొండి పటుదలను వదులుకోలేదు. వారి ఆత్మ వినాశనకరమైన కార్యక్రమాన్ని విరమించలేదు లోగడ సంత్ ఫతేసింగ్ ప్రాయోపవేశం ప్రారంభించి నెహ్రూ ప్రమేయంవల్ల విరమించారు. తరువాత వారు ప్రధానమంత్రితో అన్ని విషయాలనూ చర్చించారు. ఆ సందర్భంలో శ్రీ నెహ్రూ మాస్టర్ తారాసింగ్‌నుకూడా సమాలోచనలకు ఆహ్వానించి వుంటే ఈ పరిస్థితి ఏర్పడియుండక పోవచ్చును. అకాలీదళ నాయకులతో ఈ పంజాబీసుబాకు సంబంధించిన అన్ని విషయాలను చర్చించడానికి శ్రీ నెహ్రూ ఇప్పటికీ సుముఖంగానే వున్నారు. కాని అకాలీదళ నాయకులు కోరినట్లు పంజాబీసుబా నిర్మాణం మీదనే చర్చలు జరపడానికి వారు సిద్ధంగా లేరు.

మాస్టర్ తారాసింగ్ ప్రాయోపవేశం ప్రారంభించినప్పుడే వారి ఉద్యమానికి ప్రతికూలంగా, పంజాబి సుబాకు వ్యతిరేకంగా హిందూ నాయకులు ఇద్దరు ప్రాయోపవేశాన్ని ప్రారంభించారు. అకాలీదళ నాయకులు వారి పంజాబీసుబా ఉద్యమానికి హిందువుల సహకారాన్ని పొందలేక పోయినారు. సిఖ్కులలో కూడా అన్నివర్గాలవారూ ఈ ఉద్యమాన్ని బలపరచటంలేదు. పరిపాలనాభాషకు సంబంధించినవే ఈ పంజాబీసుబా ఉద్యమం అయితే, రాష్ట్ర విభజనతో పనిలేకుండానే వ్యవహారాన్ని పరిష్కరించవచ్చును ప్రధాన మంత్రి అన్నట్లు మొదట అస్పష్టమైన భాషా విషయంగానే పంజాబీసుబా ఆందోళన ప్రారంభమైంది. క్రమంగా అది మత సమస్యగా పరిణమించింది. అసలు ఈ ఉద్యమం ప్రజలనుంచిగాక నాయకుల నుంచి ప్రారంభమైంది. ప్రజలు ఈ ఉద్యమంలో జోక్యం కల్గించుకునేటట్లు చేయడానికి, ప్రజలను ఆకర్షించడానికి, నాయకులు ప్రాయోపవేశాలను ప్రారంభించినట్లు కన్పిస్తుంది.

అకాలీదళ నాయకులు ప్రాయోపవేశాల ద్వారా పంజాబీసుబాను సాధించలేదు. మాసర్ తారాసింగ్ ప్రాయోపవేశాన్ని విరమించడం వారి ప్రతిష్ఠకు భంగకరం కావచ్చును. అయితే ఇతర అకాలీదళ నాయకులు పంజాబ్‌లోని ఇతర పరాల పక్షాల నాయకులను కలిసి పంజాబీ సుబా నిర్మాణావసరాన్ని అవకాశాన్ని పరిశీలించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించాలి. "ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నారు. కనుక ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తున్నాం" అని ప్రధానమంత్రి నెహ్రూ చేసిన ప్రకటనను అకాలీదళ నాయకులు గుర్తుకు తెచ్చుకోవడం ప్రయోజనకరం. రాష్ట్రంలో సంకట స్థితి కల్పించి కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టి పంజాబీ సుబాను సాధించగలమని అకాలీదళ నాయకులు ఆశిస్తూవుంటే వారు తీవ్ర నిరాశాభంగాన్ని పొందక తప్పదు. పంజాబీ సుబాకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సంఘటిత పరచడానికి వీరు ప్రయత్నించవలసి వుంటుంది.

ఈ లోపున ప్రధానమంత్రి కూడా పంజాబీ సుబా నిర్మాణ సాధ్యాసాధ్యాలను, నిర్మాణంలోని సాధకబాధకాలను విచారించేందుకు న్యాయశాస్త్ర, రాజ్యాంగ నిపుణులతో ఒక సంఘాన్ని నియమించడం మంచిది. శ్రీ నెహ్రూ, తదితర నాయకులు భావిస్తున్నట్లు పంజాబీ సుబా నిర్మాణం అనర్థదాయకమే కావచ్చును. అయినా వారి అభిప్రాయం నిష్పాక్షికమని పంజాబీలందరి అభివృద్ధిని, అభ్యుదయాన్ని కాంక్షించేవారా అభిప్రాయానికి వచ్చారని నిరూపణ కావలసివుంది. అందుకు నిష్పాక్షిక నిపుణుల సంఘ నియామకం అవసరం. పంజాబీసుబా నిర్మాణాన్ని అంగీకరించడానికైనా తిరస్కరించడానికైనా నిపుణుల విచారణ అవసరం. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సమస్యనంతా పునరాలోచన చేసి ఈ నిపుణుల సంఘాన్ని నియమించితే మాస్టర్ తారాసింగ్, హిందూనాయకులు వారి ప్రాయోపవేశాలను విరమించడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడగలవు.

నానా రాజ్యావలోకనం:

భారత దేశంలో కాశ్మీరు విలీనం

—:(o):—

తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో భారత ప్రధాని పాత్ర

బెర్లిన్ సమస్యలో ఉభయులూ దోషులే

భారత దేశానికి సంబంధించినంత వరకూ కాశ్మీర్ వ్యవహారం సమస్యయేకాదు. ఎప్పుడో అదివరిష్కారమైంది. దాని విషయమై ఈనాడు భారత ప్రధాని పాక్ అధ్యక్షునితో సంప్రదింపుల కోసం సమావేశాలు జరపడమనే అంశమే చర్చకు రానవసరంలేదు.

అయితే కాశ్మీర్‌ను ఇండియాలో విలీనంచేసి వారికి కూడా ఒక రాష్ట్ర ప్రతిపత్తి కలిగించినందుకు ఇక ఆ విషయమై దేశంలో లేనిపోని అపోహలకు తావుండదుకదా అని అభిప్రాయపడుచున్నారు. ఇండియా రాజ్యాంగంలో రాజ్యాంగ తిప్పే వారిలో అవసరీతిని తొలగించడానికి చర్యలు తీసుకుంటూ, అసమర్థులను యంత్రాంగం నుండి వేరు చేసే ప్రయత్నం కూడా అవశ్య కర్తవ్యంగానే వారు భావిస్తున్నారు.

* * *

ఇటీవల లోక సభలో ఏదేశాంగ విధానం మీద భారత ప్రధానిచేసిన ప్రసంగం విషయ భరితంగానేకాక అనేక నూతనాంశాలతో ఉండడం గమనార్హం.

ఇంతకాలానికి ప్రధాని ఒక సవాస పూరితమైన ఉపన్యాసం గోవా విముక్తి మీద చేయడం అనేకులకు ఆనందదాయకమైంది. అవసరమైతే గోవా విముక్తికి సైనిక చర్యలు తీసుకోవడానికి కూడా సిద్ధమే అని చేసిన ప్రసంగం కొందరికి ఆశ్చర్యాన్ని కలిగించగా, మరికొందరు తమ చెవులు తమను మోసగిస్తున్నాయేమోనని అనుమానపడ్డారు. అయినా పూర్వధ్యాన కార్యక్రమం ముగించిన అనంతరం పక్కవారివైపు చూపులు నడిపి అప్పుడు స్థిమితపడ్డారు.

ఇక్కడ మరొక్క అంశంకూడా మనకు సంబంధించినది కావడంవల్ల ఎవరూ తగ్గిరాలేని పరిస్థితిలో వున్నారు. దీనికున్న పరిష్కార మార్గములా సైన్యాలను ఎవరికివారు వెనుకకు మరలించుకోవడమే. ఒకరి మీద ఒకరు విశ్వాసాన్ని కలిగి ఉండడంచూడా దీనికి సహకరిస్తుంది. ఈ విషయంలో నెహ్రూ పాత్రకు ప్రాముఖ్యం ఉండితీరుతుంది.

రష్యా, అమెరికాలకు శాంతి ప్రియత్వం ఉన్నదనీ, వారినిదగ్గరకు చేర్చడానికి అది బలంగా పని చేస్తుందనీ నెహ్రూ విశ్వాసం.

నెహ్రూ ప్రతిష్ఠ

తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో నెహ్రూ అవలంబించే విధానం, వారిపై ఆయన ప్రభావం ఎంతవరకూ పనిచేస్తాయనేవి క్లిష్ట విషయాలు.

ఈ సమావేశం తటస్థ రాజ్యాల తాటస్థ్యాన్నికూడా నిర్ధారిస్తుంది అంతర్జాతీయ వ్యవహారాలమీద ఈ సమావేశం చేసే తీర్మానాలు సైతం గమనార్హాలే.

ఈ సందర్భంలో నెహ్రూ గోవా విముక్తికి సైనిక చర్యకు కూడా వెనుదీయం అనడం తటస్థ రాజ్యాల మిత్రులతో తన విధానాన్ని విశదీకరించడానికే అనవచ్చు.

* * *

ఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో దేవనాగరీ లిపిని దేశభాషలకు అనుసరించాలనే తీర్మానం పెట్టిన ఖ్యాతి శ్రీ ధాన్ విశ్వేశ్వర కృష్ణ మీనన్‌లకు దక్కింది.

* * *

పంజాబు కల్లోలాను వినియోగించుకొని రావన్న ఎన్నికలలో ఓట్లు సాధించుకోవడానికి కమ్యూనిస్టులు, సోషలిస్టులు, స్వతంత్రులు యత్నిస్తున్నట్లు వినిపిస్తున్నది. హిమాచల్ ప్రదేశ్‌ను కూడా విలీనం చేసి ఈ మూడు ప్రాంతాలకూ కొన్ని కొన్ని ప్రత్యేకాంశాలతో విశిష్ట ప్రతిపత్తి ఉంచాలని కొందరు సూచిస్తున్నారు.

దుర్గాదాస్

గూఢచారి చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు

లోకసభలో ప్రశ్నల పరంపర నేరాలు కోర్టులో రుజువు పరచటం కష్టమని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22

గూఢచారి చర్యలు జరిపినందుకు కొంత కాలం క్రిందట అరెస్టులు జరిపిన సందర్భంలో సమోదైన కేసుల వ్యవహారాలు పూర్తి అయినట్లు కేంద్ర హోం శాఖలోని మంత్రి శ్రీ బి యన్ దాతార్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఆ సందర్భంలో నేరనిరోధక చట్టం క్రింద 5 గురిపై నేరారోపణచేసి నిర్బంధించటం జరిగిందనీ, వారిలో ఒక్కరిపై పలహా మండల నేరాన్ని ధృవపరచని కారణంగా గత మే 24 న అతడ్ని విడుదల చేయటం జరిగిందనీ, శ్రీ దాతార్ వివరించారు.

ఒక నేరంలో ముగ్గురికి సంబంధం వున్నదనీ, అకేను ఏకారణలో వున్నదనీ వివరించారు.

నిర్బంధితులపై క్రిమినల్ చర్యలు ఏమైనా తీసుకోవటం జరిగిందా అని శ్రీ నాథ్ పై ప్రశ్నకు సమాధానమిస్తూ హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేటికి ఒక సంవత్సరం నుండి వారు నిర్బంధంలోనే వున్నారనీ, వారి మీద క్రిమినల్ చర్యలు తీసుకొని వుదేశం ప్రకటనకు తగిలిదనీ తెలియజేశారు.

శ్రీ హెంబారువా కల్పించుకొని, గత సమావేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ దాదాపు ఏడెనిమిది దేశాల వారు గూఢచారి చర్యలతో సంబంధం కలిగి వున్నారని అన్న విషయం జ్ఞాపకంచేస్తూ, యిలాంటి చర్యలు జరపడాన్ని ఆయాదేశాలను హెచ్చరించింది, తనిక తాను తెలుసుకోవలసివస్తుందని ప్రశ్నించారు.

దనికసమాధానంగా ప్రధాని ఇలా అన్నారు "అనేక సమయాల్లో అనేక ఎడిక్ మిషనరీలు యిలాటి చర్యలకు పాల్పడినం, ఆయాదేశాలవారికి ఈ విషయాలను తెలియజేయటం జరిగింది. సామాన్యంగా యిలాటి వాటికి అంతగా ప్రాధాన్య మివ్వవలసిన పనిలేదు. అప్పుడప్పుడు ఆయా ప్రభుత్వాలకు తెలియజేయటం. ఆయా మిషనరీలను ఉపసంహరించకోమని తెల్పటంకూడా కద్దు.

గూఢాచారుల పట్ల క్రిమినల్ చర్యలు తీసుకోవక పోవటంవల్ల వారిదృష్టిలో ప్రభుత్వం చాలా లేలిగా కన్పించదా అని శ్రీ నాథ్ పాయ్ ప్రశ్నించగా యీలాటి కేసులను నేరాలను ధృవపరిచి న్యాయస్థానాల్లో రుజువుచేసేందుకు తగినంత బలమైన సాక్ష్యాలు లభ్యంకావటం అరుదైన కారణంగా కఠిన శిక్షలు విధించేందుకు అవకాశాలు తక్కువ అని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

48 గంటలలో 14మంది హతం

అల్జీర్స్, ఆగస్టు 22

గత 48 గంటలలో అల్జీరియాలో 14 మంది హతమార్చబడినట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు.

మృతులలో 8 మంది ముస్లిములు అరుగురు యురోపియన్లు జాడతెలియకుండా పోయిన 19 మందిలో 12 మంది యురోపియన్లు, ఏడుగురు ముస్లిములు ఉన్నారు.

రాయపూర్‌లో హోటల్‌పై పోలీసుల దాడి

600 గాలన సారా నీలవసుంచే టాంక్ బయటపడిన వైనం

రాయపూర్, ఆగస్టు 22

పోలీసులు స్థానికంగా వున్న ఒక హోటలుపై నిన్న దాడిచేసి 600 గాలన్లు పట్టే ఒక కాంక్రీట్ టాంకును పగులగొట్టారు. ఈ టాంక్‌లో సారాను నిలువవుంచటం జరుగుతున్నట్లు పోలీసుల ఆరోపణ ఈ సందర్భంలోనే 200 గాలన్ల సారాను కూడా పోలీసులు పశవరచుకున్నారు.

ఈ టాంకు నిర్మాణం విచిత్రంగా వున్నదట. హోటలు సామాను గదిలో ఒక భాగంగా గోడల్లో ఏర్పరచి వుండటంవల్ల బయటికి దాని జాడ ఎమాత్రం కన్పించటం లేదట.

జోమో కెన్యాటాకు భారతబాల రక్షాబంధనం

అహమ్మదాబాదు, ఆగస్టు 21

అహమ్మదాబాదు విద్యార్థిని కుమారి భారతిపటేల్ ఇటీవలనే విడుదలయిన కెన్యా జాతీయ నాయకుడు జోమో కెన్యాటాకు రక్షాబంధనం పంపించింది. ఆయన తనకు సోదరతుల్యుడనీ, అందువల్ల అయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని తాను కాంక్షిస్తున్నాననికుమారి భారతి అన్నది.

ఆగస్టు 26 రక్షాబంధనం కట్టేరోజు. భారతీయుల ఆచారం ప్రకారం స్త్రీలు సహోదరులకూ తాము సోదరులుగా ప్రేమించేవారి చేతులకూ ఈ "రాఖీ" లను కడతారు. లేకపోతే ముందుగానే పోస్టులో పంపుతారు.

భారతరాజధానిలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

భారతదేశంలో జరిగే ద్వితీయ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొంటామని యింతవరకు 31 దేశాలు తెలియజేశాయి. 1961 అక్టోబరు 27 వ తేదీన యీ ఉత్సవాలకు న్యూఢిల్లీలో పాల్గొనే దేశాలివి: అరాంట్రైనా, ఆస్ట్రేలియా, బెల్జియం, బ్రజిల్, బల్గేరియా, కెనడా, సింహళం, జకోస్లావేకియా, డెన్మార్క్, ఫ్రాన్సు, జర్మనీ (ఫెడరల్ రిపబ్లిక్), జర్మనీ (ప్రజాస్వామిక రిపబ్లిక్), హంగ్రీయ, మొరాకో, నెదర్లాండ్సు, న్యూజిలాండు, పోలండ్, పోర్చుగీస్ రుమేనియా, స్వీడెన్, సంయుక్త అరబ్ రిపబ్లిక్, యునైటెడ్ కింగ్‌డం, వియట్నాం (ప్రజాస్వామిక రిపబ్లిక్) వియట్నాం (రిపబ్లిక్) యుగోస్లావియా, వీటికితోడు యునైటెడ్ నేషన్సు సంస్థలు కూడా యీ ఉత్సవంలో పాల్గొంటాయి.

ఈ ఉత్సవంలో పాల్గొన దేశాలకు ఇవరేసి ప్రతినిధులను పంపాలని కోరడమయింది. వారిలో ఒకరు కళాకారుడై వుంటారు. భారతదేశంలో ఉన్నంతకాలం యీ ప్రతినిధులు భారత ప్రభుత్వ అతిథులుగా వుంటారు.

ప్రధాన ఉత్సవ కేంద్రమైన విజ్ఞాన సభలో ఈ చిత్రాలను ప్రదర్శిస్తారు. నగరంలో ఎంచుకున్న మరో నాలుగైదు థియేటర్లలోకూడా వీరిని ప్రదర్శిస్తారు.

ఢిల్లీలో యీ ఉత్సవం పూర్తయిన తరువాత, ఈ చిత్రాలను కలకత్తాలో నవంబరు 1 నుంచి 7 వ తేదీవరకూ మద్రాసులో నవంబరు 8 నుంచి 12వ తేదీవరకూ, బొంబాయిలో నవంబరు 11 నుంచి నవంబరు 17 వ తేదీవరకూ ప్రదర్శిస్తారు.

అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలు

అక్టోబరు 25 నుంచి ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ ఆగస్టు 22

సప్తమ అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాలు ఈ ఏడాది అక్టోబరు 25 నుంచి 31 వరకూ న్యూఢిల్లీలో జరుగుతాయి ఈ ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలకూ కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఆహ్వానాలు పంపారు. ఈ ఉత్సవాల లక్ష్యాలు కూడా మార్చడం జరిగింది. మార్పుల మేరకు ప్రముఖ వర్తమాన విషయాలపై చర్చలకు అత్యధిక ప్రాధాన్యం యివ్వబడింది భావసమైక్యతను పెంపొందించడానికి, విచ్ఛిన్నకర పోకడలను అరికటడానికి జీవనతత్వంలో ఏకత్వ సిద్ధాంతాన్ని విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఉద్బోధించడానికి ప్రత్యక్ష చర్యలు తీసుకుంటారు.

వివిధమైన కళలు, చేతి వృత్తులను గురించి చర్చలు కొనసాగించడానికి, పరస్పరాభిప్రాయ ప్రకటనకూ విద్యార్థులకు అవకాశాలు కల్పించబడతాయి ఉదయం పూట చర్చలు జరుగుతాయి. మధ్యాహ్న సమయంలో ఢిల్లీలోని ప్రముఖ నాయకులను సందర్శించడానికి, నగరంలోని ప్రముఖస్థలాలను చూడడానికి విద్యార్థులకు సావకాశం వుంటుంది సాయంత్రం కార్యక్రమాలలో నృత్య సంగీత, నాటక ప్రదర్శనలుంటాయి. కళలు, చేతి వృత్తుల ప్రదర్శనం ఆంగ్లం, హిందీలలో చర్చలు వుంటాయి. అవి పోటీ రూపంలో వుండకపోయినా ఒక్కొక్క అంశానికి మార్కులు కేటాయింపబడి, మొత్తం మార్కుల సంఖ్యను బట్టి ఏ విశ్వవిద్యాలయం ఉత్తమంగా నిర్వహించినదీ నిరయిస్తారు. గెల్చిన విశ్వవిద్యాలయానికి ఒక ట్రోఫీ బహుమతిగా వచ్చిన వారికి ఉచితమైన బహుమతులూ యిస్తారు

ఒక్కొక్క విశ్వవిద్యాలయం సాంస్కృతిక అంశాల విషయంలో ఒక్కొక్క వరంలో దానినీ నాటకం లేక బృందగానం లేక బృంద నృత్యం, యిష్టమైన విడి హంశాలన్నీ ఎంచుకుని మొత్తం 60 నిముషాలు మించకుండా ప్రదర్శించాలి. విడి హంశాలు 1 లలిత గాత్ర సంగీతం 2 శాస్త్రీయ గాత్ర సంగీతం, 3 శాస్త్రీయ వాద్య సంగీతం, 4. శాస్త్రీయ నృత్యం 5. ఏక పాత్రాభినయం.

ఆంధ్ర ప్రదేశ్ కంపెనీలలో చటం వ్యవహారాలు

హైదరాబాద్, ఆగస్టు 22

1961 జూలై నెలలో 50,000 రూపాయలు అధికారం పొందిన మూలధనంగల ఒక ప్రయివేటు కంపెనీ రిజిస్టరు కాబడింది. కదిరి శ్రీ లక్ష్మీనరసింహానిధి లిమిటెడు అన్న ఒక పబ్లిక్ కంపెనీ రెండు ప్రయివేటు కంపెనీలు రద్దు అయినాయి, పెదపల్లి వ్యాపారమండల్ లిమిటెడు అన్న ఒక పబ్లిక్ కంపెనీ ఒక ప్రయివేటు కంపెనీ వనిచేయనందున కంపెనీల రిజిస్టరు నుంచి తొలగించబడ్డాయి రెండు కంపెనీలు అక్కౌంట్లను దాఖలు చేయనందున ఆ కంపెనీ లిక్విడేటర్లపై ఫిర్యాదు దాఖలు చేయబడ్డాయి

నైలాన్ ఉపయోగం వల్ల కలిగే ఫలితాలు

న్యూఢిల్లీ. ఆగస్టు 21

నైలాన్ అండర్ వేర్‌లు రోలు కాలి బోళ్లు ధరించిన స్త్రీలు సుమారు 20 మీటరు దూరం నడిస్తే 680 వోల్టుల ఎలక్ట్రిక్ చార్జి వారిలో పేరుకుంటుందని కనిపెట్టినట్లుగా లండన్ నుంచి ప్రతికలలో వచ్చిన వార్తలను ప్రభుత్వం చూసిందనీ, యీ విషయమై కేంద్ర ప్రభుత్వం అనువత్రిలో దేనిలోను ప్రయోగాలు జరపాలనే సంకల్పం లేదనీ, ప్రస్తుతం ఇది ఇండియాలో పాడ చూపే సమస్యకాదనీ అందువల్ల యీ విషయంలో ముందు జాగ్రత్తలు నంటూ తీసికోవలసి అవసరం లేదనీ, కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి కర్మాకర్ లోక్‌సభలో యీవేళ శ్రీ వీరేంద్ర బహదూర్ సింగ్‌జి అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ చెప్పారు.

నైరోబీకి ఇందిరాగాంధి ప్రయాణం

బొంబాయి. ఆగస్టు 21

తూర్పు ఆఫ్రికాలో పక్షం రోజుల సౌహార్ద పర్యటనకై బయలు దేరిన శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడకు వచ్చారు. ఇక్కడ నుంచి వారు రేపు నైరోబీకి (కన్యా రాజధాని) బయలు దేరి వెళ్తారు.

వర్షధర్మస్తారు.

ఢిల్లీలో యీ ఉత్సవం పూర్తయిన తరువాత, ఈ చిత్రాలను కలకత్తాలో నవంబరు 1 నుంచి 7 వ తేదీవరకూ మద్రాసులో నవంబరు 8 నుంచి 12వ తేదీవరకూ, బొంబాయిలో నవంబరు 11 నుంచి నవంబరు 17 వ తేదీవరకూ ప్రదర్శిస్తారు.

గ్రామ ప్రాంతాలలో సాంస్కృతిక మందిరాలు

భవనాల నిర్మాణానికి కేంద్రం గ్రాంట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

కేంద్ర శాస్త్రపరిశోధన సాంస్కృతి వ్యవహారాల మంత్రిత్వశాఖ గ్రామప్రాంతాలలో సాంస్కృతిక మందిరాల నిర్మాణం కొరకై ఒకపథకాన్ని అన్నిరాష్ట్రాలకు సిఫార్సుచేసింది.

ఈ పథకాన్ని మునుపటి పశ్చిమ బంగాలు పథకం నమూనాగా పెట్టుకుని రూపొందించడం జరిగింది, సంగీత నాటక, నాట్య కార్యక్రమాలు చర్చలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్యంగా వ్యాపారరీత్యా ఏర్పాటయ్యే ఇలువంటి వినోద కార్యక్రమాలను డబ్బుపెటుకొనివెళ్లలేని ప్రజల ప్రయోజనంకొరకై ఏర్పాటు చేసుకోడానికి ఈ మందిరం ఉపయోగించబడుతుంది

నెలకు కనీసం నాలుగు కార్యక్రమాలు (రెండు స్త్రీలకు గెండుపురుషులకు) ఏర్పాటు చేసుకోడానికి యీ మందిరాలను ఉపయోగించాలి ఈ సాంస్కృతిక మందిరాన్ని గిజిస్టరైన ఒకసంఘం నిర్వహిస్తుంగి ఈసంఘానికి చెందిన మేనేజిమెంటు కమిటికి జిల్లా మేజిస్ట్రేటు అధ్యక్షులుగా ఉంటారు.

ఈ పథకాన్ని అనుసరించి ఇటి సాంస్కృతిక మందిర నిర్మాణానికి అయ్యే మొత్తంఖర్చులో 25 శాతం కేంద్రంనుండి గ్రాంటు లభిస్తుంది ఖర్చులో మిగతా 75 శాతం ఆయా రాష్ట్రప్రభుత్వాలు స్వయంగాగాని, ప్రజాసహకారంతోకాని సమకూర్చుకోవలసి ఉంటుంది

నిధులూ తగినంతగా లభ్యం అయితే, యీరకం భవన నిర్మాణ గ్రాంట్లు కనీసం మూడు సంవత్సరాలుగా పనిచేస్తూ. అవసరమైనసొమ్ము మొత్తంలో 75 శాతం ఇవ్వటికి సమకూర్చుకున్న గిజిస్టరిల సంస్థకుకూడా మంజూరు చేస్తారు.

నాటకం, సంగీతం లలితకళలు సాహిత్యం, భారతీయశాస్త్రం వంటి కార్యక్రమాల అభివృద్ధికి కోడ్డడే అన్ని సాంస్కృతిక సంస్థలు యీ పథకంక్రిందికి వస్తాయి

ఈ పథకానికి సంబంధించిన వివరాలు ఆయా రాష్ట్రప్రభుత్వాలను అడిగి వ్రాసితెలుసుకోవచ్చును. దరఖాస్తులు ముందు రాష్ట్రప్రభుత్వాలకు పంపుకోవాలి. ఆయా ప్రభుత్వాలు వాటిని పరిశీలించి సమ్మత తమ సిఫారసులతోపాటు వారిని కేంద్రానికి పంపుతాయి. ఈ నెలాఖరులోగా దరఖాస్తులు కేంద్రప్రభుత్వానికి చేరవలసి ఉన్నది.

వివిధ మండలాల మధ్య సాంస్కృతిక సంబంధాలు

న్యూఢిల్లీ, ఆగస్టు, 21

రాష్ట్రాల మధ్య సంస్కృతి వినిమయం పెంచడానికి రెండు పథకాలు 1959 60 1960-61 నుంచీ అమలులో వున్నాయనీ, ఆ పథకాలను ఆ సంవత్సరాలలో రాష్ట్రప్రభుత్వాలు అమలు జరపాలనీ, లోటు వున్న సందర్భాలలో భర్తీ చేయడానికి ఒక్కొక్క రాష్ట్రప్రభుత్వానికి 4 000 రూపాయలకు మించని గ్రాంటు లభించగలదనీ, ఇతర పథకాల క్రింద సాంస్కృతిక బృందాలు పర్యటన ఖర్చులను భరించి, ఒక్కొక్క బృందానికి రు 2500 మించకుండా కేంద్ర ప్రభుత్వం అవసరమైతే గ్రాంటు విస్తుందనీ, ఆ రెండు పథకాలనూ రాష్ట్రప్రభుత్వాలు ఆమోదించాయనీ కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ కబీర్ యీవాళ రాజ్యసభలో అన్నారు

గురుద్వారా ముద్రణాలయంమూసివేత

పంజాబీసుబా ఆందోళన కారణంగా పోలీసుల చర్య

అమృతసర్. ఆగస్టు 21

పంజాబీసుబా ఆందోళనకు సంబంధించిన కరపత్రాలనూ, వాల్ పోస్టర్లను ముద్రించి ప్రచురించిన కారణంగా స్థానిక గురుద్వారా ముద్రణాలయాన్ని నగరపోలీసులు మూసివేయించారు.

ముందుగా ముద్రణాలయం అవరణ సంతటిని శోధించి పోలీసులు అభ్యంతరకరమైన వేమో లభించలేదని ప్రకటించారు.

వెటర్నరీ విద్యార్థి సంఘం

హైదరాబాద్, ఆగస్టు 21

వెటర్నరీ కళాశాల విద్యార్థి సంఘానికి శ్రీ కె. నరేంద్రరావు అధ్యక్షులు ఎన్నికయ్యారు. శ్రీ కె వెంకటేశ్వరరావును ఉపాధ్యక్షులుగను ప్రధాన కార్యదర్శిగ శ్రీ సురేశ్ రెడ్డిని సంయుక్తకార్యదర్శిగ శ్రీ వి స్వామిని వైజ్ఞానికకార్యదర్శిగ, శ్రీమూర్తిని, కోశాధికారిగ శ్రీ లక్ష్మణసింగ్‌ను, గేమ్సు కార్యదర్శిగా శ్రీ రామకృష్ణన్‌ను ఎన్నుకొన్నారు.

జనవాణి

కోర్టు స్టాంపులు

అయ్యా,

గత రెండు మాసాలుగా కోర్టు, వ్యాపార సంబంధమైన స్టాంపులు కొరత ఏర్పడి ప్రజలకూ, వ్యాపారస్థులకూ న్యాయ వాదులకూ అతి కష్టంగా పరిణమించింది.

స్మాల్ కమీషన్ అధిక పని, అధిక కోటా తీసుకుంటే అసలు కమీషన్ లేక పోవటమే ఈఇబ్బందులకు మూలకారణాలని స్టాంపు వెండర్లు అంటున్నారు.

అధిక సంఖ్యలో వివిధ స్టాంపులను ప్రస్తుత స్టాంపు వెండరులకు సరఫరా చేయటమో, స్టాంపు వెండరులకు అనుమతి ఇవ్వటమో జరిగితే కాని ఈ ఇబ్బందులు తగ్గవు.

కాబట్టి ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకొని అవసరమైన చర్యలు గైకొంటారని ఆశిస్తున్నాము.

ఇట్లు,

పండరీనాథ్ టి. అంజయ్య,
ఇ. వెంకయ్య.

వల్లభాపురంలో నవారు పరిశ్రమ

ఈమని, ఆగస్టు 21

ఈమని పంచాయతీ సమితి అధికారులు శ్రీ పతుంబాక శ్రీరాములు ఇటీవల వల్లభాపురం మహిళా మండలివారి ఆధ్వర్యాన నిర్వహించిన నవారు పరిశ్రమాలయానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సమితి తరఫున 40 మంది గ్రామ నాయకులు నాలుగురోజుల పాటు పరిశీలనాత్రపై బయలుదేరి వెళ్ళారు.

రెండు భారత గ్రామాలకు చిన్న జనరేటర్లు

వాషింగ్టన్, ఆగస్టు 22

అమెరికామంటే ఇండియాలోని రెండు గ్రామాలకు కిరసనాయిలుతో పనిచేసే జనరేటర్లు లభించగలవు. అమెరికా వైస్ ప్రెసిడెంటు లిండన్ బి జాన్సన్ ఇటీవల స్వయంగా స్థితిగతులు తెలుసుకోడానికి జరిపిన ప్రపంచ పర్యటన వల్ల కలిగిన ఫలితాలలో ఇదొకటి.

ఆయన భారత గ్రామాలను సందర్శిస్తుండగా వాటిలో ఎలక్ట్రిసిటీ లేక పోవటం చూచే సరికి, చాలా సంవత్సరాల క్రిందట తన జాతగారి పొలంలో వవకగా లభించే పవర్ జనరేటర్లు ఉండేవని గుర్తుకొచ్చింది.

"భారత గ్రామస్థులు కనుక చదవగలిగితే వారికి మనం ఏదో ఒకటి నేర్పవచ్చు." అని శ్రీ జాన్సన్ అన్నారట. "అసియాలో సగంమందికి పైగా చదవలేదు అందుకొక ముఖ్య కారణం వారికి ఎక్కిసిటీలేకపోవడం. వారిక

తెలంగాణాలో మద్యనిషేధం

—:(o):—

ఉప ముఖ్యమంత్రి రంగారెడ్డి అనుకూలత

హైదరాబాదు, ఆగస్టు 22

తెలంగాణా ప్రాంతంలో కూడా మద్య నిషేధాన్ని ప్రవేశపెట్టడాన్ని తాను సంపూర్ణంగా బలపరుస్తానని ఉప ముఖ్య మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా దేశం అంతటా మద్య నిషేధాన్ని అమలుచేయాలని కేంద్రప్రభుత్వం అభిలషిస్తున్నదని ఆయన వెల్లడించారు.

మద్యనిషేధాన్ని కనుక ప్రవేశపెడితే ఆదాయం తరిగిపోతుందనే ఉద్దేశంతో తెలంగాణా ప్రాంత విధానసభ్యులు గతంలో విభిన్నాభిప్రాయాలు వెలిబుచ్చి వున్నారని ఉపముఖ్యమంత్రి అన్నారు

మద్య నిషేధాన్ని అమలు చేయడంవలన తెలంగాణా కోల్పోయే ఆదాయంలో సగం ప్రణాళికల సంఘం సమకురుస్తుందని సాధు సుబ్రహ్మణ్యం తెలియజేసిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. అయితే ఈ విధంగా ప్రణాళిక సంఘం ఎంత కాలంవరకూ ఆర్థిక సహాయం అందచేస్తుందో మట్టుకు ఆయన చెప్పడంలేదు. మద్యనిషేధాన్ని అమలు చేయడానికి తెలంగాణా ప్రాంత విధాన సభ సభ్యులు ఇప్పుడు సుముఖంగా వున్నారు వారు ఒక విజ్ఞాపన పత్రాన్నికూడా సమర్పించారు.

తెలంగాణా ప్రాంతంలో మద్య నిషేధాన్ని అమలు చేయడంవలన ఆ ప్రాంతంలోని బీదవారు తమ ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చుకోగల్గుతారని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

గుంటూరు జిల్లాలో స్వతంత్ర పార్టీ నాయకుల పర్యటన

అభ్యర్థుల నిర్ణయంసందర్భంగా

గుంటూరు, ఆగస్టు 22

గుంటూరు జిల్లా స్వతంత్రపార్టీ కార్యవర్గం పార్టీ అధ్యక్షుడు శ్రీ జె. చంద్రమౌళి యం. యల్. ఏ. అధ్యక్షతను నిన్న పార్టీ కార్యాలయంలో సమావేశమైంది. ప్రత్యేక ఆహ్వానితులు పలువురు కూడా యీ సమావేశంలో పాల్గొన్నారు.

జిల్లా పార్లమెంటరీ సంఘాన్ని యీక్రింది సభ్యులతోనియమించారు శ్రీ జె. చంద్రమౌళి, శ్రీ బి. విశ్వయ్య, శ్రీ పి. రత్తయ్య, శ్రీ సి కోటేశ్వరావు, శ్రీ కె. రోశయ్య:

సెప్టెంబరు నెలాఖరులోగా పార్లమెంటుకు, శాసనసభకు అభ్యర్థుల జాబితాలను తయారుచేయడానికి యీ కమిటికి అధికార మిచ్చారు.

ఈ పార్లమెంటరీ కమిటి వారు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలలో కార్యకర్తల అభిప్రాయాలు సేకరించేందుకు ఆగస్టు 27 నుంచి పర్యటిస్తారు.

ఆగస్టు 27 వ ఒంగోలులో కార్యక్రమం ప్రారంభించి, 28 న మేదరమెట్ల, నర్సరావుపేట, 30 న చినగంజాం, బాపట్ల, 31 వ పొన్నూరు, రేపల్లె, సెప్టెంబరు 1 న తెనాలి 2 వ గుంటూరు, 3 వ మంగళగిరి, 4 వ గురజాల దుర్గినియోజక వరాలలో పర్యటిస్తారు.

పంజాబు ప్రభుత్వం పంజాబు స్వతంత్రపార్టీ అధ్యక్షుడు సరార్ ఉద్దంసింగ్‌ను నిర్బంధించినందుకు నిరసన తెల్పుతూ ఒక తీర్మానం చేశారు.

శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య మరణంపై సంతాప తీర్మానాన్ని చేశారు.

ఆంధ్రప్రదేశ్ పార్టీ కార్యదర్శి టి. కృష్ణమ్మ చౌదరి, కార్యదర్శి శ్రీ వి. కోటేశ్వరరావు, శ్రీమతి భారతీదేవిరంగా, శ్రీ కొల్లారామయ్య, శ్రీ పల్లెల రత్తయ్య, శ్రీ సి. బాపయ్య శ్రీ యడ్లపాటి వెంకట్రావు, డాక్టర్ యస్. వి. కృష్ణారావు మున్నగువారు సభకు హాజరయ్యారు.

ఆంధ్రలో పొదుపు ఉద్యమ లక్ష్యం

వచ్చే ఐదేండ్లలో రు. 18 కోట్లు

మహబూబ్‌నగర్, ఆగస్టు 22

తృతీయ ప్రణాళికాకాలంలో పొదుపు పథకముక్రింద రు. 17.5 కోట్లు ఆంధ్రప్రదేశ్‌లో సమాలు కావాలని కోరా చేయబడిందని అసిస్టెంట్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసర్ శ్రీ గోపాలన్ తెల్పారు.

బేసిక్ ఉపాధ్యాయ శిక్షణాలయంలో ప్రసంగిస్తూ పై మొత్తం ఆంధ్రలో సమాలు కావటం కష్టం కాదన్నారు.

చర్చిల్ జీవితచరిత్ర

లండన్ ఆగస్టు 22

ఇక్కడి "థేమ్స్ అండ్ హడ్‌సన్" గ్రంథ ప్రచురణకర్తలు త్వరలో నే నూతనంగా రచింప బడిన చర్చిల్ జీవిత చరిత్రను వెలువరించ నున్నారు అల్‌సోల్స్ కళాశాలకు సంబంధించిన ఎ.ఎల్. లాస్ దీన్ని ఇలా అన్నారు: ఇది మన ఆధునిక యుగచరిత్రను సంపూర్ణంగా మహోజ్వలంగా చిత్రించిన మహా గ్రంథం."

చర్చిల్ యొక్క బాల్య యౌవన కౌమార, వార్ధక్య దశలను గురించి, పూర్తిగా వ్రాయబడిన యీ గ్రంథం మూడు భాగాలుగా విభజింపబడింది. మొదటి భాగం చర్చిల్ జననమందిన 1874 సంవత్సరం మొదలు అతడు "లార్డ్ ఆఫ్ అడ్మిరలీ" అయిన 1911 వ సంవత్సరం వరకు జరిగిన అతని జీవిత చరిత్రను చిత్రిస్తుంది. సైనిక రంగంలో, రాజకీయ యుద్ధ రంగంలో చర్చిల్ చేసిన సాహస కృత్యాలను యీ భాగం విపరూపంగా వివరిస్తుంది.

సామాన్య ప్రజానీకాని కర్థంకాని అనేక విషయాలు యీ మొదటి భాగంలో ఉన్నవి. 1906 లో జరిగిన బ్రిటిష్ యెన్నికల్లో మాంచెస్టర్‌లోని యూదులతో అతని సంబంధ బాంధవ్యాల్ని యీ భాగం విపరిస్తుంది.

అత్తలకు నచ్చని కుటుంబ పథకం

పెనాంగ్ (మలయా)- (ఏ. ఏ. ఎస్ ఎస్.) మనుమరాళ్ళకోసం మనుమరాళ్ళకోసం పరితపించే అత్తలు కుటుంబ పథకాలకు నిరోధకశక్తులని పెంగహూన్ కుటుంబపథకాల సంఘ ఉపాధ్యక్షురాలు శ్రీమతి హెచ్ బి. అమ్‌స్టజ్ రోటరీయనులతో అన్నారు.

ఏ.ఏ ఎస్ ఎస్

హనుమాన్ దేవాలయ మండపం

తీసివెయ్యాలని కంటోన్మెంటుబోర్డు ఆదేశం

సికింద్రాబాదు ఆగస్టు 22

బొల్లారంకు వెళ్ళే దారిలో ఉన్న హనుమాన్ దేవాలయంలోని, శంకరుడు పార్వతి, కృష్ణ విగ్రహాలపై అనుమతిలేకుండా పైకప్పుకల మంటపాలు వేసినందున, వాటిని కంటోన్మెంటుబోర్డువారు తొలగిస్తూ ఇచ్చిన ఉత్తరువులను ఆ దేవాలయ పూజారి శ్రీ శివలింగంకు తెలియచేశారు.

కంటోన్మెంటుబోర్డు ఉత్తర్వులను రద్దు చేయాలని దక్షిణ మండల సేనానికి శ్రీశివలింగం విజ్ఞప్తిచేశారు

కంటోన్మెంటు బోర్డు సభ్యులైన శ్రీయుతులు పి. జగన్నాథం పి యం అంజయ్య, బి దేవరాజ్, యస్ రాజలింగం మున్నగువారు యీ ఉత్తరువులను సిలిపి ఉంచాలని ఎగ్జిక్యూటివ్ అధికారిని కోరారు.

వైద్యశాస్త్రి సదస్సు

హైదరాబాదు, ఆగస్టు 22

ఆయుర్వేద వైద్య పటభద్రుల సంఘంవారి శాస్త్రీయ సదస్సుకు యీ నెల 24 సాయంత్రం 6 గంటలకు సుల్తాన్‌బజారులోని బి. యం. ఎ. హాలులో ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రారంభోత్సవంచేస్తారు ఈ సభ 27 వరకు జరుగుతుంది.

బాషా రాష్ట్రమే కాని సిక్కు రాష్ట్రం కాదు

పంజాబీ సుబాను ఆమోదించాలని అశోక్ మెహతా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 22

పంజాబీసుబాను వెంటనే ఏర్పాటుచేసి, తారాసింగ్ ప్రాణాలను నిలబెట్టాలని ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా నేడొక ప్రకటనలో తెలియచేశారు.

పంజాబి భాషమాట్లాడే రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని తారాసింగ్ వాంఛిస్తున్నాడేకాని, సిక్కురాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరటం లేదని శ్రీ అశోకమెహతా తన ప్రకటనలో అన్నారు

ప్రస్తుత పంజాబులోని అత్యధిక ప్రాంతాలలో పంజాబీకే మాట్లాడితే భాషాప్రయుక్త రాష్ట్రాన్ని అంగీకరించటంవల్ల, ప్రస్తుత పరిహద్దుల్లో స్వల్పమార్పులు చేయవలసి ఉంటుంది.

"పంజాబీ మాటాడే ప్రాంతాల పరిహద్దులవిషయాన్ని ఒక నిపుణుల సంఘం నిర్ణయానికి వదలడానికి తారాసింగ్ సిద్ధంగా ఉన్నాడు పంజాబీ మాట్లాడే ప్రజలను భాషాప్రయుక్త రాష్ట్రం అనే మాటాన్ని ఒకసారి అంగీకరిస్తే, వివరాలను ఉభయులు సంప్రతింపులద్వారా తేల్చుకోవచ్చు. అకాలీనాయకులు ఓర్పును సహృద్భావాన్ని ప్రదర్శించాలని కోరుతున్నాను" అని శ్రీ మెహతా అన్నారు.

పంజాబీ సుబా ఏర్పాటయితే, అకాలీదళాన్ని రద్దుచేస్తానని తారాసింగ్ హామీ ఇచ్చినట్లు శ్రీ మెహతా చెప్పారు. తారాసింగ్ జీవితకాలంలోనే తేలికగా సమస్య పరిష్కారం అయేందుకు వీలున్నది. ఆయన మరణస్థితి విషమ పరిస్థితులు ఏర్పడవచ్చు అని శ్రీ మెహతా హెచ్చరించారు.

ఆక్రాయి రేట్లకు నిరసన

—:(o):—

వర్తక ప్రతినిధుల రాయబారం

హైదరాబాదు, ఆగస్టు 22

కొత్తగా పవరించిన ఆక్రాయి పన్ను రేట్లపై నిరసన తెల్పుతూ జవళి వర్తకసంఘ అధ్యక్షులు, శ్రీ యర్రం సత్యనారాయణ, ధాన్యం మానె గింజల వర్తకసంఘ అధ్యక్షుడు శ్రీ కొత్తూరు సీతయ్య గుప్త, శాసనసభ్యులు శ్రీ వాసుదేవాయక్ బి వి గురుమూర్తి గారలు నేడు ముఖ్యమంత్రిని, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షు. కార్యదర్శులను కలుసుకొని తమ దృక్పథాన్ని వివరించారు.

సెకెండరీ ట్రెయినింగ్ స్కూలులో ప్రవేశం

హైదరాబాదు, ఆగస్టు 22

ప్రభుత్వానుమతికి లోబడి హెచ్ ఎస్. పి పరీక్షలో కంపార్టుమెంటులుగా ప్యాసయినవారిని గూడా, వారి వారి స్వంత భాధ్యతపై ప్రభుత్వ అనుమతికి లోబడి, అది వచ్చేలోగా, సెకండరీగ్రేడు ట్రెయినింగ్ కోర్సులలో జేయ్చుకోదగునని విద్యాశాఖాధికారి నేడు డి.ఇ.ఓ. లకు ఆదేశం పంపారు.

ఒకవేళ ప్రభుత్వఅనుమతి లభించనిచో వారంతా లోయర్‌గ్రేడ్ ట్రెయినింగ్ తరగతులలో చేరవలసి వుంటుందని విద్యాశాఖాధికారి వివరించారు.

విద్యార్థులప్రదర్శనలపై నిర్బంధాలు తగవు

లోకసభలో శ్రీమాలి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 22

విద్యార్థుల రాజకీయ ప్రదర్శనలపై నిర్బంధాల నిధించటం దోషమని అంతిమ నిర్ణయానికి కేంద్రప్రభుత్వం వచ్చిందని కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. యల్. మాలి నేడు లోక్‌సభలో వెల్లడించారు.

రాజకీయప్రదర్శనలలో విద్యార్థులను పాల్గొనియకుండా నిరోధించమని రాజకీయ పార్టీలను అంగీకరింప చేసందుకు ప్రభుత్వం యత్నం చేసిందో తెల్పవలసిందని శ్రీ రాంకిషన్ గుప్త అడిగినప్రశ్నకు సమాధానమిస్తూ విద్యార్థుల విషయంలో నిర్బంధాలు విధించటం మంచిదిగాదని నిర్మాణాత్మకమైన విధానాలవల్లనే వారికి ఉద్బోధించాల్సి వుంటుందని శ్రీ మాలి వివరించారు.

నల్లొండ, ఆగస్టు 22

రాష్ట్రాభివృద్ధిణం రు. 11 కోట్లు లోను యీ జిల్లా కోటాగా రు. 15 లక్షలు నిరయమైందని జిల్లా కలెక్టరు అల్లాయార్‌ఖాన్ తెల్పారు.

లోకసభలో ప్రశ్నలు:

అంతరిక్ష యానం - బహుమతి బాండ్లు-వందేమాతరం ఫణితి-వనస్పతికి రంగు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

రష్యా, అమెరికాలు నిర్వహించిన అంతరిక్ష ప్రయాణాలద్వారా లభించిన ముఖ్యవివరాలను ప్రపంచ శాస్త్రజ్ఞులకు తెలియచేయడం జరిగిందనీ ఆ వివరాల పరిశీలన దీర్ఘకాలం పడుతుందనీ భారతీయ శాస్త్రజ్ఞులు కొన్ని పరిశీలనలు ప్రారంభించి ఊర్ధ్వ వాతావరణం యొక్క సాంద్రత తావక్రమాలను గురించి కొన్ని నిర్ణయాలకు వచ్చారని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ యీవాళ లోక్‌సభలో శ్రీ నారాయణదాస్ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

వందేమాతరం గీతాలాపన

"వందేమాతరం" గీతంపాడే పద్ధతిని వాద్యసంగీతజాణి ప్రమాణీకరించి గ్రామఫోను కంపెనీలకు విడుదల చేయడానికి సిద్ధపరచడం జరిగినదనీ, ఆ పద్ధతులలో రికార్డులు తయారుచేయదల్చిన గ్రామఫోను కంపెనీలు "డైరెక్టరు జనరల్, ఆకాశవాణి బ్రాడ్‌కాస్టింగ్ భవనం, పార్లమెంటు వీధి న్యూఢిల్లీ చిరునామాకు 50 లు పంపితే ఆమోదించిన బాణీ తెలియచేయ బడుతుందనీ, ఇంటా బయటకూడా ఆ బాణీని వుపయోగించడం సముచితమనీ కేంద్రదేశీయాంగమంత్రిత్వశాఖ నేడొక పత్రికాప్రకటనలో తెలియచేసింది

మత్స్య పరిశ మ సిబ్బంది శిక్షణ

మత్స్య పరిశ్రమ సిబ్బంది శిక్షణకై కొచ్చిన్‌లో ఒక సంస్థ స్థాపనకు ప్రాజెక్టు నివేదిక తయారు చేసే నిమిత్తం నార్వేనుండి ఒక నిపుణుని పంపవలసినదిగా నార్వేజియన్ - ఇండియా కౌంక్లేషన్ వారిని కోరడం జరిగిందని ఆ సంస్థ సరిగా ఎప్పటి నుండి పని ప్రారంభించేది చెప్పడానికి సాధ్యంకాదని, కాని కనీసం 1963-64 సంవత్సరం వాటికి పని ప్రారంభించేలా చేయడానికి అన్ని విధాల కృషి జరుగుతుందనీ ఈవేళ లోక్‌సభలో కేంద్ర వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప శ్రీ మనియన్ గాడాన్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ తెలియచేశారు.

ఈ సంస్థకొరకై అనువైన స్థలం నిరయించడం ఇప్పటికే జరిగిందని కూడా కేంద్రమంత్రి తెలియచేశారు.

వనస్పతికి రంగు

వనస్పతిలోకలవడానికినువుగా ఉంటే రంగు ఏదీకూడా ఇంతవరకు కనిపెట్టబడలేదని, దానికి తగిన రంగు కనిపెట్టడానికి ఇంకా ప్రయత్నాలు కొనసాగుతున్నాయనీ, వనస్పతికి రంగు కలవడానికి వనస్పతి పరిశ్రమవారు వ్యతిరేకిస్తున్నారని ఈవేళ లోక్‌సభలో కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్, శ్రీ బాళికాసింగ్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానమిస్తూ తెలియచేశారు.

1955 సంవత్సరపు ఆహార కల్తీని వారు నియమావళిని అనుసరించి నెయ్యి, వనస్పతుల నాణ్యతకు సంబంధించిన నిర్ణయాలు ప్రమాణాలు నిరయించడం జరిగిందనికూడా అంతకు ముందుగా లోక్‌సభలో కేంద్రమంత్రి తెలియచేశారు

మాజీ సంస్థానాధిపతులకు భరణాలు

మాజీ సంస్థానాధిపతులకు భరణాలక్రింద 1961-61 వ సంవత్సరంలో దాదావుగా అయిదు కోటి రూపాయలు చెల్లించవలసినవనీ అటి సంస్థానాధిపత్యం ఒక ఉద్యోగంకానీ ప్రభుత్వంక్రింద నిర్వహించేదికాని కాకపోవడం చేత భరణాలు పుచ్చుకునే వ్యక్తులు ప్రతిఫలం ముట్టే ఉద్యోగాలలో ఉన్నవారుగా పరిగణింపబడటం లేదనీ ఈవేళ లోకసభలో దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి ఎన్ దాతార్, శ్రీ బిభూతిమిశ్రా శ్రీ చునిలాల్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ తెలియచేశారు.

సాంస్కృతిక సంబంధాలు

భారత, సంయుక్త అరబ్ రిపబ్లిక్ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు పెంపుదలకు గడచిన ఒక సంవత్సరంలోనూ జరిగిన కృషి వివరాలను కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి, ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ యీవాళ లోక్‌సభలో తెలియజేశారు.

14 మంది సభ్యులతోకూడిన భారత సాంస్కృతిక ప్రతినిధిబృందం 1960 సెప్టెంబరు - నవంబరు నెలల మధ్య సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో పర్యటించిందనీ భారత కళాప్రదర్శనలు అలెగ్జాండ్రియా, కెయిరోం డెమాన్యన్స్‌లలో యేర్పాటు చేయబడ్డాయనీ ప్రొఫెసర్ కబీర్ చెప్పారు.

బొంబాయిలో సంయుక్త అరబ్ రిపబిక్ సాంస్కృతికి కేంద్రం నెలకొల్పబడింది.

సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో నలుగురు భారతీయ పండితులు అరబిక్ భాషాభ్యాసం చేస్తున్నారని మంత్రి చెప్పారు.

ఈవాళ లోక్‌సభలో సరార్ ఇక్బాల్‌సింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ పై వివరాలు తెలియజేశారు.

లండన్ ప్రాచ్య విద్యా కేంద్రానికి కొత్త గ్రంథాలయం

లండన్, ఆగస్టు 22

లండన్ లోని ప్రాచ్య ఆఫ్రికా విద్యా కేంద్రమునకు కొత్త గ్రంథాలయమును ఏర్పాటు చేసేందుకు ఇంతవరకూ పౌ 2,55,000 లు విరాళంగా వసూలయినది. పెనేట్ భవనం చేరువలో ఇప్పటి భవనాలకు అనుబంధంగా ఈ కొత్త భవనమును నిర్మించుతారు. గ్రంథాలయములో 2,40,000 గ్రంథములుంటవి ప్రస్తుతం అవి వివిధ శాఖలలో ఉంటున్నవి. కొత్త భవనములో చర్చా సమావేశ మందిరం ఉంటుంది.

ఈ విద్యా కేంద్రమునకు పోషకురాలుగా రాణి స్వయంగా కొంత విరాళ మిచ్చారు.

గుప్త మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

—:(o):—

వర్గబలాన్ని ప్రభుత్వశక్తిని దుర్వినియోగంచేసినట్లు విమర్శలు

లక్నో, ఆగస్టు 22

ఉత్తరప్రదేశ్ విధానసభలో నేడు గుప్త మంత్రివర్గంపై శ్రీ యస్. కె. డి. పాలివాల్ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం చర్చకురాగా, ప్రతిపక్ష లభ్యులంతా గుప్త మంత్రి వరంపై తీవ్ర విమర్శలు చేశారు.

విధానసభలోని 5 ప్రతిపక్షాలు యీ అవిశ్వాస ప్రతిపాదనను బలపరిచాయి.

ప్రభుత్వశక్తి యావత్తూ తమ వర్గబలాన్ని పెంపొందించుకోవటంలోనే వినియోగించబడి, ప్రజలందరి పరిపాలన నిర్లక్ష్యం చేయబడిందని వీరు ఆరోపించారు.

కాంగ్రెస్‌లోని అంతః కలహాలు సమసిపోగలవని ప్రధాని అశించాడేకాని, 9 నెలలు గడచినా పరిస్థితి మెరుగుపడటానికి బదులు క్షీణించిపోయిందన్నారు.

ప్రస్తుత మంత్రివర్గం దుష్పరిపాలనవల్ల ప్రజల సాంఘిక రాజకీయ ఆర్థిక జీవితం క్షీణించిపోయి, వాతావరణమంతా విషవూరితమైపోయిందని శ్రీ పాలివాల్ విమర్శించారు.

ప్రభుత్వ పక్షంలోని అంతఃకలహాలవల్ల పరిపాలన యావత్తూ అస్తవ్యస్తమైపోయిందన్నారు. సంపూర్ణానంద మంత్రివర్గం చేసిన పనులను యీ మంత్రివర్గం రద్దుచేసిందన్నారు.

పొదుపుఅనే పేరుతో వల్ల జీతగాళ్ళయిన చిరుజీతాన్లను మాత్రమే తొలగించారుకాని, మంత్రివర్గాన్ని మాత్రం విస్తరించేశారన్నారు. మంత్రిమండలి విస్తరణకు అంతు పంతులేకుండా ఉన్నదన్నారు శ్రీ పాలివాల్.

ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ పాలివాల్ ప్రసంగిస్తూ ఎగువ సభ, సభ్యులను మంత్రి మండలిలో చేర్చుకోవడాన్ని విమర్శించారు.

వలస కోసం వాయు గమనం

బెర్లిన్, ఆగస్టు 22

పశ్చిమ బెర్లిన్‌లోకి పోవాలని అదురాతో నేడు ఒక తూర్పు బెర్లిన్ స్త్రీ తన మూడవ అంతస్తు మేడమీది గదినుండి అమాంతంగా క్రిందికి దూకి మరణించింది

ఆ మేడ తూర్పు బెర్లిన్‌లో ఉన్నది ఆమె దూకిన ప్రదేశం పశ్చిమబెర్లిన్‌లో ఉన్నది దూకి పోయేముందు ఆమె తన కనుపులను వీధిలోకి పారజేసింది

అస్పత్రిలో పోయేముందు దారిలోనే ఆమె ... ఈ ఇంటిలోని వారు తప్పించుకుని పోకుండా చిన్న తూర్పు బెర్లిన్ పోలీసులు ముందు తలుపుమీదుగా చెక్కలుకొట్టారని పోలీసులు అన్నారు

ఈ మరణించిన స్త్రీ వయస్సు 59 ఏండ్లు

రాజకీయ బాధితులకుటుంబీకులకు విద్యా సౌకర్యాలు

—:(o):—

కేంద్ర సహాయంతో ఆంధ్ర పథకం అమలు

హైదరాబాదు ఆగస్టు 22

రాజకీయ బాధితుల పిల్లలు మనుమలు మనుమరాండ్రకు ఉచిత విద్యా సౌకర్యాలు చేకూర్చే ఆంధ్ర పథకాన్ని సంఘాన్ని భగించే పద్ధతిపై కేంద్ర ప్రభుత్వం అమోదించింది

ఈ పథకం ప్రకారం అరు నెలలకు తక్కువగాని కాలంవైలు శిక్ష అనుభవించినవారు, జాతీయోద్యమంలో అసి పాస్తులు జీవన భృతి కోల్పోయిన వారు, లాఠీదెబ్బలు కాల్పుల ఫలితంగా అశక్తులైన వారి పిల్లలు మనుమలు, మనుమరాండ్రు ప్రభుత్వ సహాయానికి అర్హులు ఐతే వారి ఆదాయం నెలకు రు 300 లకు మించి వుండరాదని విద్యాలయాలలో పత్రవరనులుగా ఉంటూ తప్పకుండా పరీక్ష ప్యాసవుతుండాలి.

ప్రభుత్వసహాయంపొందని ప్రాథమికపాఠశాలల ఉపాధ్యాయులు

విద్యాశాఖాధికారవదకు రాయబారం

హైదరాబాద్, ఆగస్టు 22

తెలంగాణాలోని ప్రభుత్వ సహాయం పొందని ప్రాథమిక పాఠశాలల సంఘంవారి ఇక్కట్లను గురించి ఇటీవల విద్యాశాఖాధికారిని కలుసుకొన్న రాయబారవరం వారు నివేదించారు ఈ సంఘం 1949 లో ఏర్పడింది. విద్యాశాఖ డైరక్టరును కలుసుకొన్నవారిలో శ్రీయుతులు వీరభద్రరావు, అనంత బువ్వన్న, వందేమాతరం రామచంద్రరావు మున్నగువారున్నారు.

నిర్బంధ ప్రాథమిక విద్యావిధానాన్ని ప్రభుత్వమే చేపట్టడంవల్ల వీధిబడులు మూసివేయటం జరిగింది.

అందువల్ల ఉపాధ్యాయులకు నిరుద్యోగం ఎదురైంది

ఆగస్టు 27న యీ ఉపాధ్యాయ సంఘ సమావేశం జరుగుతుంది తెలంగాణాలో ప్రభుత్వ సహాయం పొందని ఉపాధ్యాయుల తరపున ఒక నివేదికను ప్రభుత్వానికిస్తారు.

వస్తునాణ్యనిర్ణయశాల

—:(o):—

ఆగస్టు 26 న శ్రీ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్‌చే ప్రారంభం

గుంటూరు ఆగస్టు 22

మేలురకపు నెయ్యి, నూనెలను ఉత్పత్తిచేసి, ఉత్పత్తి ప్రమాణాన్ని పెంచేందుకు గుంటూరులో ఒక వస్తునాణ్య నిర్ణయశాలను కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖవారు నెలకొల్పుతున్నారు. ప్రణాళికా సంఘంవారి సిఫారసుప్రకారం, భారతదేశంలో ఇలాంటి వస్తునాణ్య నిర్ణయశాలను నెలకొల్పుతం ఇదే ప్రథమం. ఇలాంటివాటిని ఢిల్లీ, కలకత్తా, బొంబాయిలలోకూడా నెలకొల్పుతారు.

గుంటూరులో నెలకొల్పే శాలకు యీ నెల 26 న కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మార్కెటింగ్ అధికారులు, అగ్మార్కు ప్యాకర్లు కూడా యీ సందర్భంలో సమావేశమవుతారు

వ్యవసాయ, సహకార, ప్రజారోగ్య శాఖలకు సంబంధించిన 200 మంది ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొంటారు.

మార్కెటింగు సంస్థలతో యీ శాలకు సన్నిహిత సంబంధం ఏర్పడగలదు.

పరంగలు హత్య కేసు

—:(o):—

ఇంతవరకు 16 మంది ప్రాసిక్యూషన్ సాక్షుల విచారణ

వరంగల్లు ఆగస్టు 22

బొడ్డు చంద్రయ్య, హత్యకేసులో నిందితులయిన ఏడుగురు పోలీసు అధికారుల విచారణసందర్భంలో ప్రాసిక్యూషన్ తరపున ఇంతవరకూ 16 మందిని విచారించారు

నిన్న శ్రీ నాయక్ గోవిందస్వామి అనే సాక్షి విచారించారు ఇతను జిల్లా రిజర్వు పోలీసులకు చెందినవాడు ఇతను ఏప్రిల్ నెలలో పురపాలక సంఘ ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్నాడు రంగాయిపేట నుంచి ఏప్రిల్ 24 వ అర్ధరాత్రి గం12 81 ని. లకు మట్వాడా పోలీసు స్టేషనుకు వెళ్ళాడు ఇతనితో పాటు మరో 10 మంది పోలీసులుకూడా తమ ఉపాకులను పోలీసుస్టేషన్‌లో అప్పగించాడానికి వెళ్ళారు అ స్టేషనులో ముందు ద్వారం తెరచి ఉన్నది ఎవరు తెరచలేదు ఇతను చెప్పబడు తు వాళ్ళకులు పెటుకొని గది ప్రక్కనేఉన్న సబ్‌ఇన్స్పెక్టరు గదిలో మరుగు కానిస్టేబుల్సు ఉన్నారు. సాక్షి 5 6 7 ముదాయిలను గుర్తించాడు అయుధాల గదితలుపు తెరచి తన బృందంతో పాటు తమ తమ తుపాకులను అక్కడ పెట్టేశారు. ఆ గదిను చిబయటకు వచ్చే సమయంలో సబ్ ఇన్స్పెక్టరు గదిముందు 2 3 4 ముదాయి ను అతను చూశాడు కొతవ్యక్తి ఏ పద్దంగా కూర్చొని ఉన్నది కోర్టు వారి ఎదుట ప్రత్యక్షంగా ప్రదర్శించి చూశాడు

పోలీసుస్టేషన్ వెనుకనుంచి ముగురు నలుగురు కలిసి ఒక వ్యక్తిని మోసుకొని పోవటం తను చూశానని వాఙ్మూలంలో అన్నాడు వారిపరైంది మాత్రం యీ సాక్షి గుర్తించలేక పోయినాడు

తరువాత 16 వ సాక్షి దొన్నెపాటి వెంకన్నను విచారించారు ఇతను 970 వ నెంబరు కానిస్టేబిలు విచారణాధికారి నిన్నకూడా తనతో తనకు తెలిసింది తెలిసినట్లుగా నిజం చెప్పమన్నారని ఇతను తన వాఙ్మూలంలో అన్నాడు 2 4 5 వ ముదాయిలు తనతో చంద్రిగ పారిపోయినట్లు చెప్పారన్నాడు సాయంకాలం 3 గంటలప్పుడు 2 3 4 ముదాయిలు 1వ ముద్దాయి ఇల్లు చూపించమని అడుగగా వారిని పోలీసు వారులో తీసుకెళ్ళి చూపించాడు అప్పుడు 1 వ ముదాయి ఇంట్లోలేడు

ఈ సమయంలో సాక్షికి ఎముకు పుట్టి 10 నిమిషాలు మాటాడలేక పోయాడు. అప్పుడుఅతనికి పేదతిరేదుకు మంచినీళ్ళు అందించారు. తన వాఙ్మూలాన్ని కొనసాగిస్తూ. చంద్రిగ పారిపోయినట్లు తనతో చెప్పింది 2వ ముదాయి కాదనీ 3 వ ముదాయి చెప్పాడనీ అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేటుతో చెప్పేనన్నాడు.

విచారణ యీ సమయంలో వాయిదా పడింది.

తృతీయప్రణాళికలో 3 మధ్యతరగతి ప్రాజెక్టులు

జిల్లా పరిషత్తు సమావేశంలో పరిశీలన

వరంగల్లు, ఆగస్టు 22

వరంగల్లు జిల్లా పరిషత్తు సాధారణ సమావేశం మొన్న పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వెంకట్రామ నరసయ్య అధ్యక్షతను జరిగింది. 1961-62 కు. 35 లక్షల రివైజుడు బడ్జెట్‌ను ఆమోదించారు.

తృతీయ ప్రణాళికలో మూడు మధ్యతరగతి ప్రాజెక్టులను చేర్చే విషయమై చర్చించారు. అవి వరంగలు తాలూకాలోని ఆలేరు ప్రాజెక్టు, పరకాల తాలూకాలోని మొరంచపల్లి ప్రాజెక్టు, ములుగు తాలూకాలోనివట్టి వాగు. కుర్లపల్లి ప్రాజెక్టులు 1961-62లో జిల్లాలో విద్యుదీకరణ వ్యాధి విషయమైకూడా చర్చించారు.

సమాజ వికాసశాఖ స్థాయీ సంఘానికి శ్రీ పి. ఉమారెడ్డిని పారిశ్రామిక శాఖ స్థాయీ సంఘానికి శ్రీ జి గోపాలరెడ్డిని, ఆర్థికశాఖ స్థాయీ సంఘానికి శ్రీ ముకోర్ బేగ్‌ను ఎన్నుకొన్నారు.

కార్యదర్శి శ్రీ అదినారాయణరెడ్డి వందనసమర్పణ చేశారు.

సచివాలయ సిబ్బందిచే కవి సమ్మేళన

హైదరాబాదు ఆగస్టు 22

సెప్టెంబరు మొదటి వారంలో రాష్ట్ర సచివాలయం సిబ్బంది సంఘంవారు హిందీ, తెలుగు ఉర్దూ కవి సమ్మేళనమును ఏర్పాటు చేయ నిశ్చయించుకున్నారు ఈ కవి సమ్మేళనను ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభిస్తారు.

దీక

వ్యాపార సరళి

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్ : (4255)

మంగళవారం 22-8-1961

100 కిలో గ్రాముల తూకంలో

పసుపు బియ్యం	67-00	78-00
ముతక బి:	57-00	58 00
అప్పుళ్ళు	59 00	61-50
19 నెంబరు బి:	58-00	62-00
34 నెం. బి:	50-00	51 00
యస్.కె కె బి:	65-00	67-00
సన్నము బి:	60-00	61-00
డి బి.	62-00	63-00
కె. 12 బి:	61-00	62-00
తెల్ల జొన్నలు	35 00	39 00
దట్టి జొన్నలు	25-50	35 50
పచ్చ జొ:	32-50	33 50
పసుపు	117-00	121 00
కందులు	40-00	43 00
ఎర్ర కందులు	35 00	37 00
పెసలు	35 00	39 50
మినుములు	50-00	54 00
అంకలు	—	—
పెసగలు	44-00	47 50
ఉలవలు	32-50	34 50
నువ్వులు	28-00	35 00
మిర్చి	100-00	135-00
చింతపండు	70-00	85 00
ఉలిగడ్డ	33 00	36 00
గోధుమ	55 00	62 00
మక్క గోధుమ	58 00	59 00
పసుపులు	45 50	48 00
నువ్వులు	120-00	150 00
ఆముదపిసలకు	85 00	88-00-
,, పెద్దది	115 00	118-00
ఆముదాలు	65-00	66 00
పత్తిగింజలు	26 00	26 25
మూసి 10 కి.గ్రా	21 50	—
పెద్ద కుదిపవప్పు	58 00	60 00
చిన్నకందిపవప్పు	52 00	53 50
సువర్ణ పప్పు	74-00	75 00
పెసరపప్పు	57-00	58 00
పెసగ పప్పు	55 00	55 00
శనిగపప్పు	52-00	53-00
లంకపప్పు	41-00	42-00
కరియాలు	79-00	80-00
ఇలాచీకాయ	75-00	—

వెండి బంగారం నగలవర్తకులు

సిదంబర్ బజార్

(ఫోన్ : 5260)

తేజాన్ బంగారం	144-00
కిపాన్ మార్కు బిళ్ళ	144 25
వెండి పండ తులాలకు	237-00
,, తు 1 కి	2-40
పవరను	94 00

బొంబాయి మార్కెటు

బొంబాయి, ఆగస్టు 22

ఖరీదయన :	
వెండి రేటు	204 00
బాయిదా	204 00
బంగారం రేటు	123 35
బాయిదా	122 10
సవరన్	94.25
(పత్తి రేటు (క్వింటల్ ధర)	
బెంగాల్ దేశీరు	229-00 263-00
ధోలేరా	218-00 219 00
జరిల్లా	229-00 256 90
విజయాబోవ్	259-00 293-00
విదేశీ	
కార్నాక్	1625 00 1950-00
సూడాన్	1400 00 1795-00
మానెగింజలు (బాయిదా)	
ఆముదాలు (పె)	170 50
(మా)	170 37
అవిశె (పె)	40 31
(పత్తి గింజలు (పె)	94-00
నూనె గింజలు (రేటు)	
వేరుపెనగ పెద్దవి	50 00
,, (నిజాం)	52 00
కోరమాండల్	53 62
అవిశె (పెద్దవి)	40 00
(చిన్నవి)	38 25
ఆముదాలు (మద్రాసు)	34 50
(పెద్దవి)	33 50
వేరుశనగ నూనె,, (రేటు)	21 60
అవిసెనూనె (రేటు)	18 25
ఆముదం మొదటి పట్టు	15 90
రెండవ రకం	15 20
కొబ్బరి నూనె	24 50
కర్పూరం (రేటు)	21.25
లవంగాలు (,,)	380 00
మిరియాలు (,,)	215 00
పాదరసం (,,)	2600 00
రాగి (తుక్కు)	220 00
సీసం	73 00
తుత్తునాగం	161 00
తగరం	169-00
150 డి ఇటలీ	18-73
120 డి ,,	197 4
150 డి జపాను	22-04

అమెరికా ప్రతిపాదనకు లావోస్ సభ అనుగీకారం

జనీవా, ఆగస్టు 21

లావోస్ యుద్ధంలో పాలొన్న వ్యక్తులు వర్గాలు, సంస్థలు పై తీవ్ర చర్యలు తీసుకోరాదని విచక్షణ మాపరాదని కోరుతూ అమెరికా చేసిన ప్రతిపాదనపై చతుర్దశ రాజ్యాల సమావేశంలో విభిన్నాభిప్రాయాలు ఏర్పడి అంగీకారం కుదరలేదు ప్రతిపాదనలోని మొదటి రెండు భాగాలపైన గత శుక్రవారం జరిగిన సమావేశంలో అంగీకారం కుదరలేదు మొత్తం ప్రతిపాదననే ఇప్పుడు భుటదాఖలా చేశారు. అమెరికా ప్రతిపాదనను అంగీకరిస్తే లావోస్ సర్వసత్తాక ప్రతిపత్తితో జోక్యం కల్పించుకున్నట్టే అవుతుందని భారతదేశ ప్రతినిధి శ్రీ అర్జున్ లాల్ అన్నారని సమావేశ సన్నిహిత వర్గాలవారు వెల్లడించారు.

విజయవంతమైన 4వ సంయుక్త వారం!

ఏ. వి. ఎమ్. వారి

* ఛాయ *

అశోకరేఖ • సునీల్‌దత్ • నిరూపరాయ్ • నజీర్ హుసేన్ • మోహన్ ఖోటి

ప్రభాత్ & ప్యారడైజ్

హైదరాబాద్ సికిందరాబాద్

3 ఆటలు : 2-45, 6-15, 9-30. 2 ఆటలు : 6-15, 9-30.

ఉన్నత తరగతులకు ఎడ్వాన్స్ బుకింగ్ గలదు.

మరొక రెండు వారముల వరకు ఫ్రీపాసులు చెల్లనేరవు.

పురజనుల కోరికపై శుక్రవారం 25వ తేదీ నుంచి

బిమల్ రాయ్ ప్రొడక్షన్స్ వారి

* మధుమతి *

(సరికొత్త కాపీ)



దిలీప్‌కుమార్ విజయంతిమాల, ప్రాణ్ జానీవాకర్

దిల్‌షాద్-హైదరాబాద్

రోజు 3 ఆటలు : 3-15, 6-15, 9-30

ఢిల్లీలో శ్రీ వెంకటేశ్వర కళాశాల భవనాలకు గత ఆదివారంనాడు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం.

విదేశనౌకల బహిష్కరణ

బొంబాయి ఓడరేవు కార్మికుల చర్య

బొంబాయి, ఆగస్టు 21

బొంబాయిఓడరేవులో లంగరేసిన రెండు విదేశనౌకల నుంచి సరుకులను దించడానికి ఓడరేవుకార్మికులు నిరాకరించారు. తాము గోవా తో వర్తక, వ్యాపారాలు సాగించమని ఈ ఓడల యజమానులు హామీ ఇవ్వనందున వాటిని బహిష్కరించమని ఓడరేవు కార్మికుల సంఘాలు రెండు పిలుపు నిచ్చాయి ఈ రెండు ఓడలలోనూ ఒకటి జపానుకు చెందినది, మరొకటి గ్రీసుకు చెందినది.

"పాకిస్తాన్ దుష్ప్రచారానికి, దుశ్చర్యలకు లొంగబోము"

రాజ్యసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

జర్మనీ, బెర్లిన్ సమస్యలపై ఉభయ పక్షాల మధ్య సంప్రదింపులుజరగాలని సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 22

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ కొనసాగిస్తున్న దుష్ప్రచారానికి జడిసి వెనుకాడటం కాని, లొంగిపోవటం కాని జరగదని ప్రధాని నెహ్రూ నేడు ప్రకటించారు.

బెర్లిన్ సమస్య, రెండుజర్మనీల సమస్యలపై "ఉభయ పక్షాలకుచెందిన బాధ్యతాయుతులైన నాయకులు" చర్చలు, రాయబారాలు ప్రారంభించాలని శ్రీ నెహ్రూ కోరారు.

రాజ్యసభలో విదేశాంగ వ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తున్న ప్రధాని మరో ప్రపంచ శాంతి ఈ సమస్యపైనే ఆధారపడి ఉన్నదని అన్నారు.

ఇరువర్గాలకు చెందిన బాధ్యతాయుతులైన వ్యక్తులు చర్చలు, సంప్రదింపులు ప్రారంభించాలని కోరుతూ ప్రధాని ఇలా అన్నారు చర్చలు జరపటానికి తగు కారణాలు ఉన్నట్టు నాకు తోస్తున్నది. ఏకాభిప్రాయానికి ఏమాత్రంఅవకాశం లేనటువంటి పరిస్థితిలేదు. వివరకు అదేలా ఉన్నా ప్రస్తుతం సూత్రం అలాలేదు.

గోవా సమస్య

గోవాను గురించి ప్రధాని ఇలా అన్నారు: ముందు చర్యలు గైకొనటానికి అనువైన పరిస్థితులు ఏర్పడుతున్నాయనే నేను విశ్వసిస్తున్నాను ఈ విషయంలో నిరసంగా ఏ పైనా చెప్పట మంటే కష్టమే. కాని మొత్తం పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, విదేశాలలోని పోర్చుగల్ ప్రాంతాలలో జరుగుతున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకొని చూచినప్పుడు గోవాలో ఇప్పుడు వస్తున్న పరిణామాలు భవిష్యత్తులో నూతనవిధానాలు అవలంబించవలసిన నూతనపరిస్థితులను తెచ్చిపెట్టగలవు

పాకిస్తాన్‌తో సంబంధాలు

పాకిస్తాన్‌తో మన సంబంధాలు భారతదేశానికి వ్యతిరేకంగా ఇప్పుడు పాకిస్తాన్, ఆ దేశం నాయకులు కొనసాగిస్తున్న దుష్ప్రచారాన్ని గురించి ప్రస్తావిస్తూ ప్రధాని ఇలా అన్నారు: ఇతరదేశాలకు ఫిర్యాదులు చేయటం ఇతరదేశాలను రెచ్చగొట్టడం మన ప్రజలను బెదిరించటానికి ప్రయత్నించడం వల్ల ఏదో ఫలితం రాగలదని పాకిస్తాన్‌లో ఎవరైనా అనుకుంటున్నట్లయితే వారికి భారతదేశం సిద్ధాంతాలేమిటి. ఇటువంటి కుచేష్టలవల్ల ఆ దేశం వైఖరి ఎలాఉంటుందనే విషయాన్ని వారు సరిగా అర్థంచేసుకోలేదన్న మాట

కాశ్మీర్ సమస్యపై భారతదేశం వైఖరి స్పష్టంగాను నిరిష్టంగాను ఉన్నది పాకిస్తాన్‌లో కొందరు అవలంబిస్తున్న చర్యలవల్ల మనం వెనుకడుగు వేయటంకాని, లొంగిపోవటంగాని జరగదు.

చైనా, భారత సరిహద్దు వివాదం

చైనా ఇండియా సరిహద్దు వివాదం విషయంలో ముందుగైకొనే చర్య ఏమిటనే విషయంలో కల్పితంగా ప్రవర్తించటంలేదని ప్రధాని అన్నారు. ఇప్పుడే మీ చెప్పజాలము కాని, చర్చలకు వ్యస్తి చెప్పే ఉద్దేశ్యం మాత్రం లేదనీ శ్రీ నెహ్రూ అన్నారు మనం తెలివిగాను, దృఢంగా మన్వ వహరించాలనీ అయితే తొందరపడి మనకు ఎదురు దెబ్బ తగిలే పనులేవీ చేయరాదని ప్రధాని అన్నారు. అంతేకాక ఏమి జరిగినప్పటికి ఎటువంటిఅవాంతరాన్నైనా ఎదుర్కోవాలన్న మన దృఢ సంకల్పాన్ని పడలనివ్వరాదు అని కూడా అన్నారు.

ఈ సమస్యపట్ల కమ్యూనిస్టుపార్టీ వారు అవలంబిస్తున్న జాతి విద్రోహకరమైన విధానాన్ని ప్రధాని తీవ్రంగా విమర్శించారు. నిజానికి ఆ పార్టీ సభ్యులు కొనసాగిస్తున్న దుష్ప్రచారం ఒక్కొక్కసారి చైనా చర్యను సమర్థించటంలో సమానంగా ఉంటున్నదని అన్నారు.

ధరావతు దక్కించుకోటానికి హొందవలసిన కనీస ఓట్లు

పరిమితీ హెచ్చించటానికి పరిశీలక సంఘం నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22

ఎన్నికలలో ధరావతు కోల్పోకుండా ఉండటానికి ఒక అభ్యర్థి పొందవలసిన కనిస ఓట్ల సంఖ్యను ప్రస్తుతం ఉన్న ఆరవవంతు నుంచి, ఐదవ వంతుకు హెచ్చించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను లోక్‌సభ పరిశీలక సంఘం నిరాకరించినది.

ప్రస్తుత నిబంధనలలో ఎలాటి మార్పులు చేయవలసిన అవసరం లేదని సంఘం అభిప్రాయపడినది.

ఎన్నికల ఖర్చుకు సంబంధించిన నిబంధనను మార్చటానికి సంఘానికి ప్రత్యేకంగా అధికారం ఇచ్చినప్పటికి సంఘం అలా చేయలేదు సంఘ నివేదికను దాని అధ్యక్షుడు శ్రీ జగన్నాథరావు సభకు సమర్పించారు.

వివిధ వరాల ప్రజల మధ్య ఎవరైనా అభ్యర్థి ద్వేష భావాన్ని దెబ్బకొట్టడానికి ప్రయత్నిస్తే దానిని అవినీతి చర్యగా పరిగణింప జేయటానికి ఉద్దేశించినఈబిల్లులో కొన్ని వివరణ సంబంధమైన మార్పులు చేయటం తప్ప ప్రధాన అంశాలను సంఘం యథాతథంగానే ఉంచినది

ఓటర్లజాబితాలలో పేర్లు చేర్చించుకోటానికి, తత్సంబంధమైన అప్పీళ్లు చేసుకోటానికి విధిస్తున్న ఫీజు అధికంగా ఉన్నదని సంఘం అభిప్రాయపడినది. రిజిస్ట్రేషన్‌కోసం చేసుకొన్న దరఖాస్తులపై విధించే ఫీజును రూపాయినుంచి 50 నయాపైసలకు, అప్పీళ్లకు విధించే ఫీజును 5 రూపాయల నుంచి 3 రూపాయలకు తగించాలనిసంఘం సిఫార్సు చేసినది.

ద్విసభ్య నియోజక వరాల విభజన వల్ల ఏర్పడ్డ నియోజకవరాలు తప్ప ఏ నియోజక వర్గంలోను ఎటువంటిమార్పులు చేయరాదని సంఘం అభిప్రాయపడినది

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ రామరేణుచక్రవర్తి జననాయం సభ్యుడు శ్రీ బల్‌రాజ్ మధోక్ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

తుంగభద్ర, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు

లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

నూరు కోట్ల ఘనపుటడుగుల నీరు పంటకాలంలో 10 400 ఎకరాలను తడుపుతుందనీ, అంతే నీరు సంవత్సరం పొడుగునా 4,600 ఎకరాలను తడుపుతుందనీ తుంగభద్ర ప్రాజెక్టు నివేదికలో అంచనా వేయబడిందని కేంద్ర నీటి పారుదల, విద్యుత్‌శాఖ ఉపమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ యీవాళ లోక్‌సభలో శ్రీ సుగంధి శ్రీ వడియార్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెబుతూ తెలియజేశారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద నూరుకోట్ల ఘనపుటడుగుల నీరు పంటకాలంలో 10 000 ఎకరాలనూ సంవత్సరం పొడుగునా 5 400 ఎకరాలను తడుపుతుందని ప్రాజెక్టు నివేదికలో అంచనా వేయబడిందనికూడా అయన తెలియజేశారు.

మామూలు భూసారంగల నేలలకు పూత్పత్తి పై వివరాలు వర్తిస్తాయి మెరక భూములకు తదితర భూములకూ ప్రత్యేక అంచనాలు లేవు.

Printed by K. R. Pattabhiram B.A at the "Deccan Chronicle Press 36. Sarojini Devi Road Secunderabad and published by K. R. Nandagopal L M E E for the Proprietors. Editor: P. Nageshwara Rao.

ఆకాశవాణి

గురువారం 24-8-61

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30* సుప్రభాత్. 6-35 భక్తిరంజని: 6.55 కార్యక్రమ వివరణ 7.00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడవలె 7.45 సంగీత శిక్షణ 8.00 ఆంగ్లమున వారలు 8-15 హిందీలో వార్తలు 8.30 సంగీత పరిచయ కార్యక్రమము 8-45 ప్రసార సమాప్తి

మ॥ 11.40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12.10 మాధ్యమిక పాఠశాలలకు (ఉరూ) 12.30 కార్మికుల కార్యక్రమము 1-00 శ్రీ సంసార్ (ఉరూ) 1.30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే) 1.50 తెలుగులో వార్తలు 2 00 హైదరాబాద్ బి వలె 2-10 ఉరూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వలె 2-30 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి

సా॥6.00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 మరాఠీ శ్రోతలకు 7.00 తెలుగులో వార్తలు 7 15 కలమే శాయిర్ 7.30 రెండవ చైపుకూడ చూడండి 7-40 విరాను సంగీతం 7.45 రాగం, తానం. పల్లవి (మద్రాస్ నుండి రిలే) 8 40 విరాను సంగీతం 8.45 వినాయకరావ్ పట్వర్ధన్: 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉరూలో వార్తలు 9 30 అఖిలభారత సంగీత రూపక కార్యక్రమము ఢిల్లీ నుండి రిలే 10.45 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49 02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 8 45 ప్రసార సమాప్తి

42 02 మీ (7140 కిలోసై)

మ॥ 11 40 హైదరాబాద్ ఎ వలె 12-10 వయొలిన్. విలయ విద్యాంసుడు 12-30 హైదరాబాద్ ఎ వలె 1.00 జి మీనాక్షి 1.30 హైదరాబాద్ ఎ వలె 2 00 జి మీనాక్షి 2 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6 00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 9 00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత సంగీత, 9 30 హైదరాబాద్ ఎ వలె 10-45 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ॥6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని: కనకధారాస్తోత్రం 6-55 ప్రసార విశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 మున్నంగి ఆంజనేయులు నాదస్వరం 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30లలిత సంగీతం11.40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 వీణ: నిలయవిద్యాంసుడు 12.30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి రిలే) 1-00 మున్నంగి ఆంజనేయులు: నాదస్వరం 1.50 తెలుగులోవార్తలు 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7.00తెలుగులో వార్తలు 7-15గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రసంగము (హైదరాబాద్‌నుండి రిలే) 7.45 రాగం, తానం. పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8.40 లలిత సంగీతం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఫిల్మ్ సంగీతం 9.30 అఖిలభారత సంగీత రూపక కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే 10-45 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పరిశ్రమలకుస్థలనిర్ణయంలో నిపుణుల సలహాకు ప్రాధాన్యం

ప్రభుత్వ విధానంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 22

పరిశ్రమలను వివిధ ప్రాంతాలకు కేటాయించే విషయంలో రాష్ట్రాల అభ్యర్థనలను నిరక్ష్యం చేయటానికి వీలులేదని, అయినప్పటికీ వాటికి అనువైన స్థానాల విషయంలో నిపుణుల సలహాల ననుసరించే నిర్ణయాలు గైకొనవలసి ఉంటుందని ప్రధాని నెహ్రూ నిన్న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో అన్నటు తెలుస్తున్నది.

భారీ పరిశ్రమలకే ప్రాధాన్యం ఎక్కువగా యివ్వవలసిన అవసరం అంతగా లేదనీ. లఘు పరిశ్రమలపట్ల గూడా తగినంతశ్రద్ధ వహించాల్సిన అగత్యమున్నదనీ తేలఘు పరిశ్రమలు దారిద్ర్య నిర్మూలనకూ, అనేక ఉద్యోగాల కల్పనకు దోహదం చేస్తాయనీ శ్రీ నెహ్రూ వివరించారు.

తృతీయ ప్రణాళికపై చర్చలు జరిపేందుకై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమయింది శ్రీ నెహ్రూ ఈ అంశంపై కొదిసేపు ప్రసంగించారు వీరి ప్రసంగానంతరం సమావేశం మరో రోజుకు వాయిదా పడింది

భారీ పరిశ్రమలు యేయేరాష్ట్రాలో నెలకొల్పటం సంభవించితే ఆయా ప్రాంతాలకు ఆర్థిక లాభముంటుందని వారు ఆశించే విషయం ప్రతివారికి తెలిసిన విషయమేనని శ్రీ నెహ్రూ అన్నారట. కాని స్థల నిర్ణయం, ముడిపదార్థాలు లభ్యమవటం, వాతావరణ, యితర పరిస్థితులపై ఆధారపడి నిపుణులు సూచించే సలహాలనుసరించి జరగటం సంభవమవుతుందనీ ఉత్తర ప్రదేశ్‌లోని నైవేలి గ్రాన్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని ప్రభుత్వం అభిలషించినా, యింకో రాష్ట్రంలో స్థాపించాలని నిపుణులు సలహా యిచ్చిన విషయం అందరికీ తెలిసిన విషయమేనని శ్రీ నెహ్రూ ప్రసంగంలో వ్యక్తీకరించారట.

యమునానది ఎడమ ఒడ్డుకు గండి

న్యూఢిల్లీ ఆగస్టు 22

ఇక్కడికి 13 మైళ్ళ దూరంలో యమునానది ఎడమవైపు కట్టకు 60 అడుగుల పొడవునా గత రాత్రి గండిపడటంతో ఉత్తర ప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాకు చెందిన పలుగ్రామాలు జలమయమయాయి దాదాపు 2 అడుగులలోతు నీటిలో చాలా గ్రామాలు మున్నాయి

గత రాత్రి తుఫాన్ కారణంగా ఈ విపాద సంఘటన సంభవించినట్టు తెలుస్తోంది.

స్టేషన్‌లో రైలు డీ

40 మందికి గాయాలు

కలకత్తా, ఆగస్టు 22

హౌరా స్టేషన్‌లో స్థానిక రైలు బండి బఫర్‌ని డీకొన్న కారణంగా 13 మంది స్త్రీలూ, 27 మంది పురుషులూ గాయపడ్డట్టు తెలుస్తున్నది వీరిలో నలుగురు తీవ్రంగా గాయపడి అనుపత్రిలో జేర్చబడ్డారు.

హైదరాబాద్, ఆగస్టు, 22

లలిత కళా అకాడమీ ప్రారంభోత్సవం సెప్టెంబరు మాసంలో జరుగుతుందనీ మైసూరు మహారాజు ఈ ఉత్సవాన్ని ప్రారంభించటానికి అంగీకరించారనీ తెలుస్తున్నది.

సరిహద్దు నిబంధనల పునః పరిశీలన

ఢిల్లీలో భారత, పాక్ ప్రతినిధుల సమావేశం

కరాచీ, ఆగస్టు 22

సరిహద్దు నిబంధనలను రూపొందించటానికి ఢిల్లీలో జరుగుతున్న భారత పాకిస్తాన్ ప్రతినిధుల సమావేశంలో పాక్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించటానికిగాను పాక్ విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎస్. కె. దహల్వీ నిన్నఇక్కడనుంచి బయలుదేరి వెళ్ళారు.

సరిహద్దు సమస్యలపై భారత పాకిస్తాన్ దేశాల మధ్య జరిగిన సమావేశం ఫలితంగా 1960 జనవరినెలలో కొన్ని కాల్పనిక నిబంధనలు రూపొందించటం జరిగినది ప్రాంతాల బదిలీ అనంతరము ఈ నిబంధనలపై పునః పరిశీలన జరపాలని అప్పుడు నిర్ణయించారు

ఆ నిరయాన్ని పురస్కరించుకొని ఇప్పుడు ఈసమావేశంజరుగుతున్నది నేటినుంచి మూడురోజులపాటు కొనసాగుతుంది.

వరంగల్ ఆగస్టు 22

నెక్కొండ పూర్వ నివరణ బ్లాకును సిజివన్ బాకుగా అక్టోబరు 2 నుంచీ అభివృద్ధి పరచాలని రాష్ట్ర ప్రభుత్వానికి వరంగల్ జిల్లా పరిషత్తు సిఫారుసు చేసినట్లు తెలుస్తున్నది

వేలం ప్రకటన

హకీంపేట ఎయిర్ ఫీల్డులో మన్ను చింతచెట్ల కాయలను కోసుకునే హక్కుల వేలం

హకీంపేటలో మన్ను ఎయిర్‌ఫోర్స్ భూములలోని చింతచెట్ల నుంచి కాయలను కోసుకోడానికి హక్కులను విక్రయించడానికై ఒక బహిరంగ వేలం 1961 సెప్టెంబరు 9వ తేదీ శనివారం నాడు ఉదయం 10-30 గంటలకు హకీంపేట ఎయిర్‌ఫోర్స్ వద్ద జరుగును.

(సం) బి. టి. వినయాసమ్
స్క్వాడ్రన్ లీడర్, గ్రూప్‌కెప్టెన్,
కమాండింగ్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్,
హైదరాబాద్

వస్మోల్

ఒకే ఫార్ములాలో వెంట్రుకలకు సంపూర్ణ ఆరోగ్యము

* వెంట్రుకలను నల్లగావుంచేది ఇది దీని వాణ్యతమును నెరవేర్చును
* హెయిర్ టానిక్ వెంట్రుకలను వెంట్రుకలను శుభ్రముగాను, మృదువుగాను వుంచును
* కేశాలంకారణ మనోరంజకమైన పరిమళ ద్రవ్యములుగలది

వస్మోల్—తెల్లగా వుండి, తామరె గాను మరియు సువాసన తైలముగాను ఉపయోగపడి పిర్ వర్-ప్రూఫ్ మూతగల సీసాలో అన్ని మందుల షాపులలోను, స్టోర్సులలోను లభించును.

హైజినిక్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్, పోస్టు బాక్సు నం. 1192, బొంబాయి 1

NATIONAL V 460 TEL

అమూల్ పాల ఆహారములో ఏడు విటమినులు ఉన్నవి

అత్యధిక పదార్థములో గూడియున్న అమూల్ పాల ఆహారములో ఎ, బి1, బి2, బి6, సి, డి, విటమినులు మరియు నయనిసైన్ వున్నవి. ఈ విటమినులు ఎదిగే పెంపును పూర్తిగా వృద్ధి పొందించి మీ శరీరమును వ్యాధుల బారినిపడకుండా కాపాడును.

ఉత్పత్తిదారులు:
కైరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్
భారతదేశంలో ఏకైక రిఫ్రిజిరేటెడ్: VOLTAS వోల్టాస్ లిమిటెడ్

మీ బిడ్డకొక ప్రత్యేకతవుంది...అలాగే అమూల్ పసిపిల్లల పాల ఆహారం